
WWW.ninadam.co.in
# నినాదం
తెలుగు దినపత్రిక
గురువారం మే 8, 2025
సంపుటి - 21 | సంచిక 231 | పేజీలు -12 + 8 | వెల - 7
నిఖార్సైన జర్నలిజం
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి
### ఆపరేషన్ సిందూర్‌పై రష్యా స్పందన



**మాస్కో:** ఉగ్రమూకలపై భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పై రష్యా స్పందించింది. ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించిన రష్యా భారత్, పాకిస్థాన్ చర్చల తో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. సిమ్లా ఒప్పందం, తరువాయి 2లో

TV3 CHANNEL

### ఆపరేషన్ సిందూర్ సరైన పేరు

- ఉగ్రమూకలపై దాడితో అమరుల ఆత్మశాంతి
- దాడిలో మరణించిన వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ



భారత యుద్ధ విమానాలు మరోమారు గర్జించాయి. పాక్ భూభాగంలోని ఉగ్రమూకలు లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిరది. అర్ధరాత్రి వేళ మన విమానాలు దాయాది ఆక్రమణలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ సహా పాక్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలను వైమానికదళం ధ్వంసం చేసింది. కేవలం అరగంటలోనే ఈ తొమ్మిది స్థావరాలు భస్మీపటలం అయ్యాయి. ఈ విశేషాలను కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ప్రత్యేకంగా విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

# ఆపరేషన్ సిందూర్

## పాక్ గడ్డపై బాంబుల వర్షం - ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు

కనీసం వందకు పైగానే ఉగ్రవాదుల హతం • వివరాలు వెల్లడించిన ఆర్మీ అధికారులు

## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్



**న్యూఢిల్లీ, (నినాదం):** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, తరువాయి 2లో


## ఆర్మీని చూసి గర్విస్తున్నాం

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్



ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక





### లంకాదహనంలాగా సైన్యం దాడులు

రక్షణమంత్రి రాజ్‌నాథ్

ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ

### ఆపరేషన్ సింధూర్‌పై విదేశాలకు సమాచారం

ఆయా దేశాలకు తెలియచేసిన అజిత్ ధోవల్

### ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

- పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి
- కేబినెట్ సమావేశంలో ప్రధాని మోదీ వివరణ

2లో..





### అంతం కాదిది.. ఆరంభం మాత్రమే

- అసలు సినిమా ముందుంది - ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు

## బలగాలకు పవన్ సెల్యూట్

- మోడీ నాయకత్వంలో ఉగ్రవాదం అంతానికి బాసట
- సైనిక చర్యలపై ఎవ్వరూ అతిక్రమించి పోస్టులు పెట్టరాదు
- పెడితే ఖబర్దార్ అని హెచ్చరించిన పవన్ కళ్యాణ్



**హైదరాబాద్, (నినాదం):** పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండి యన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భం గా భారత బలగాలకు పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ను పవన్ కళ్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కళ్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కళ్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. తరువాయి 2లో

## బారీ ఎన్‌కౌంటర్...

### 22మంది మావోల మృతి...

- కర్రెగుట్టలో కొనసాగుతున్న కూంబింగ్
- నలువైపులా చుట్టుముట్టిన భద్రతా బలగాలు
- డ్రోన్ కెమెరాల సాయంతో గాలింపు చర్యలు
- ఎదురుకాల్పుల్లో మావో పార్టీకి బారీ నష్టం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఆపరేషన్ కగార్ పేరుతో కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో మావోయిస్టు పార్టీ బారీ మూల్యం చెల్లించుకుంది. మంగళవారం చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా ఊసూరు బ్లాక్ కర్రెగుట్టల్లో జరిగిన ఎన్‌కౌంటర్ లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. గత 15 రోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టల పేరిట భద్రతాబలగాలు చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్, సుక్మా, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల సరిహద్దుల్లో విస్తరించి ఉన్నగుట్టల్లో కూంబింగ్ కొనసాగుతోంది. కర్రెగుట్ట ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకున్న భద్రతా బలగాలు డ్రోన్ కెమెరాల సాయంతో ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. అయితే ఈ క్రమంలో గుట్ట ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు కన్పించడంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి.ఈ నేపథ్యంలో భద్రతాబలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 22మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం బార్డర్ నుంచి పూజారి కాంకేర్ మీదుగా బలగాలు వెళ్తున్న క్రమంలోనే ఎదురుకాల్పులు జరిగాయని, తరువాయి 2లో

## పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి

- కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్
- పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి
- కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్



**న్యూఢిల్లీ, (నినాదం):** కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలి మెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడిరచారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల తరువాయి 2లో




## పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

- గ్రామ స్థాయిలో బూత్ కమిటీల వరకు ప్రత్యేక దృష్టి
- పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు జగన్ ఆదేశం



**అమరావతి (నినాదం):** మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారని.. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు పరిశీలకులు పనిచేస్తారన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు-లో ఉండేలా చూసుకోవాలని వైఎస్ జగన్ ఆదేశించారు. తరువాయి 2లో

## దేశంలో భయానక పరిస్థితులు లేవు

- ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు
- నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



**హైదరాబాద్, (నినాదం):** దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు. తరువాయి 2లో

## వంశీ రిమాండ్ మరోమారు పొడగింపు

21 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు


**విజయవాడ,(నినాదం):** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. వంశీ రిమాండ్‌ను మరోసారి పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. తరువాయి 2లో

## ఆదర్శవంతంగా రఘునాథపాలెం మండలం తీర్చిదిద్దుతాం

- కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం
- లాభసాటి పంటలు ఆయిల్ పామ్ సాగు చేసి రైతులు బాగుపడాలి
- వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



వివరాలు 3లో..



# భారత్ ఆపరేషన్ సిందూర్

న్యూఢిల్లీ, (నినాదం): పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు- తెలిపారు. ఈసందర్భంగా కోట్లీలోని గుల్పూర్ టెర్రర్ క్యాంప్‌పై ఎలా దాడి చేశామనేది సోఫియా ఖురేషి వీడియో ప్రదర్శించారు. ఇక్కడే గతంలో 'పూంచ్' దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు శిక్షణ తీసుకున్నారంటూ పేర్కొన్నారు. అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని పేర్కొన్నారు. భావల్పూర్ టెర్రర్ క్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కి.మీ. దూరంలోనే ఉంటుంది. లష్కరే తోయిబాకు చెందినదిగా గుర్తించాం. రాజౌరి – పూంచ్ ప్రాంతాల్లో ఇందులోని ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇక్కడే 2023, 2024లో పూంచ్ దాడుల్లో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాదులు శిక్షణ పొందినట్లు మాకు సమాచారం ఉందని సోఫియా తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నట్లు- పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలపై భారత్ సైన్యం విరుచుకుపడిరది. భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయినట్లు- తెలుస్తోంది. అంతేకాకుండా పలువురు తీవ్రంగా కూడా గాయపడ్డారని సమాచారం. అయితే, భారత్ ప్రతికారంపై దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం జరిగిందంటూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.

**ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం**

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడిరది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు.

**అంతం కాదిది.. ఆరంభం మాత్రమే**

అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్‌ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు.

**పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి**

లాహూర్ డిక్లరేషన్ ఆధారంగా ఇరు దేశాలు సమస్యను పరిష్కరించుకోవాలని కోరింది. 21వ శతాబ్దంలో రక్తం చిందించడం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడిరది. పాకిస్తాన్‌లోని బహవల్‌పూర్‌లోని సుభాన్ అల్లా మసీదుపై భారతదేశం జరిపిన దాడిలో తన కుటుంబంలోని 10 మంది సభ్యులు నలుగురు సన్నిహితులు మరణించారని పాకిస్తాన్‌లో నివసిస్తున్న మౌలానా మసూద్ అజార్ ప్రకటించాడు. అతను నాయకత్వం వహిస్తున్న ఉగ్రవాద సంస్థ – జైష్–ఎ–మొహమ్మద్ (జెఎం) బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, మృతుల్లో అతని అక్క, ఆమె భర్త, అతని మేనల్లుడు, అతని భార్య, ఒక మేనకోడలు ఇంకా అతని కుటుంబంలోని ఐదుగురు పిల్లలు ఉన్నారని పేర్కొంది. ఈ దాడిలో అజార్ సన్నిహితులు ముగ్గురు, వారిలో ఒకరి తల్లి మరణించారని కూడా ఆ బృందం తెలిపింది. ఇలా ఉండగా, ఫిబ్రవరి 2019లో జెఎం భారత్ లో ఆత్మాహుతి బాంబు దాడి చేసింది. ఇది భారత పాలిత కాశ్మీర్‌లో 40 మంది సైనికులను పొట్టనపెట్టుకుంది. ఇక తాజాగా పహల్గాం దాడి తర్వాత భారత్ యుద్ధం చేసి ఉగ్రమూకను అంతం చేయాలని కంకణం కట్టు–కుని ముందుకు సాగుతోంది.

**ఆర్మీని చూసి గర్విస్తున్నాం**

గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్–ఎ–మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు– మురిద్కేలోని లష్కరే–ఎ–తోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్స్‌తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు– సమాచారం.

**లంకాదహనంలాగా సైన్యం దాడులు**

మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువజామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు.

**ఆపరేషన్ సింధూర్‌పై విదేశాలకు సమాచారం**

పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకుంది. పీఓకే, పాకిస్తాన్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలపై 24 దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాదులు పదుల సంఖ్యలో మరణించారు. అయితే, ఈ దాడుల గురించి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రపంచదేశాలకు వివరించారు. భారతదేశానికి ఉద్రిక్తతల్ని పెంచే ఉద్దేశ్యం లేదని, ఒక వేళ పాకిస్తాన్ దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, దృఢంగా ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు– మిత్ర దేశాలకు వెల్లడిరచారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఎటాక్ చేసిన తర్వాత, అజిత్ దోవల్ యూకే, యూఎస్, సౌదీ అరేబియా, జపాన్, రష్యా, ఫ్రాన్స్‌లతో మాట్లాడారు. తాము ఉగ్రవాద స్థావరాలను మాత్రమే టార్గెట్ చేశామని, సామాన్య ప్రజలు, పాక్ ఆర్మీ ఆస్తులపై దాడులు నిర్వహించలేదని తెలిపారు. భారత్ తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానం గురించి దోవల్ తన సహచరులతో పంచుకున్నారు.

# బారీ ఎన్‌కౌంటర్...

సంఘటనా స్థలంలో మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఆయుధాలను, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. పర్వతాలు, గుట్టల సమూహంతో ఉన్న కర్రెగుట్ట ప్రాంతాన్ని ఇప్పటికే భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. సీఆర్పీఎఫ్, బస్తర్ ఫైటర్స్, ఎస్టీఎఫ్. డీఆర్జీ, ఐటీబీపీ, సీఏఎఫ్ బలగాలు గత పదిహేను రోజులుగా బేస్ క్యాంపులను ఏర్పాటు చేసుకుని ఈ ఆపరేషన్ చేస్తున్నాయి. హెలి కాప్టర్లు, డ్రోన్లు, డాగ్, బాంబ్స్క్వాడ్ తో కర్రెగుట్టల ప్రాంతాలను జల్లెడ పడుతూ బీజాపూర్, సుక్మా, భద్రాద్రికొత్తగూడెం, ములుగు జిల్లాలతో పాటు మహారాష్ట్రలోని గడ్చిరోలీ వైపు నుంచి కర్రెగుట్టల ప్రాంతాలను చుట్టుముట్టినట్లు సమాచారం.

కర్రెగుట్ట ప్రాంతంలోని బంకర్‌లలో మావోయిస్టులు ఉంటే బయటకు వచ్చే అవకాశం లేకుండా అష్టదిగ్బంధనం చేసినట్లు ఓ అధికారి తెలిపారు. గత పదిహేను రోజులుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే పలు ఎన్‌కౌంటర్‌లలో మావోయిస్టులు మృతితో బారీ మూల్యం చెల్లించుకుంది.

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఫీుభావంగా గురువారం సాయం త్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రు లు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఫీుభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు– ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు– సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు– భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ– సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు.

# వంశీ రిమాండ్ మరోమారు పొడగింపు

పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ.. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో ఈరోజు ఆయనను పోలీసులు జిల్లా జైలు నుంచి తీసుకుని సీఐడీ కోర్టులో హాజరుపరిచారు. వంశీకి ఈనెల 21 వరకు రిమాండ్ పొడిగించింది కోర్టు. ఆ వెంటనే ఆయనను తిరిగి జిల్లా జైలుకు తరలించారు. మంగళవారం సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి ఎదురుదెబ్బే తగిలింది. ఈ కేసులో రిమాండ్ ముగియడంతో వంశీని విజయవాడ కోర్టులో హాజరుపర్చగా.. ఈనెల 13 వరకు రిమాండ్‌ను పొడిగించింది న్యాయస్థానం. ఈ కేసులో వంశీతో పాటు– వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. నిన్న వీరందరి రిమాండ్ ముగియడంతో కోర్టులో హాజరుపర్చగా.. రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో పరారీలో ఉన్న పలువురిని పట్టు–కునేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. కాగా.. వంశీని కుటు–ంబసభ్యులతో గంట పాటు మాట్లాడేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

# పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి



శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు–రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్సీ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు– వెల్లడిరచారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ–ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు– పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ–ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ కుంభకోణం ధాత్రి మధుకు 21వరకు కోర్టు రిమాండ్

విజయవాడ : వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో 'క్యామ్‌సైన్' డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్ అలియాస్ ధాత్రి మధుకు విజయవాడ కోర్టు మే 21వరకు రిమాండ్ విధించింది. మంగళవారం ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసిన పోలీసులు.. విజయవాడకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నేడు కోర్టులో హాజరు పరిచారు. దీంతో మధుకు న్యాయస్థానం 14 రోజుల పాటు– రిమాండ్ విధించడంతో అతడిని పోలీసులు విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో కుంభకోణం కేసులో ఏ2గా ఉన్న క్యామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమి–టె–డ్‌కు మధుసూదన్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఏపీపీఎస్సీ అప్పటి కార్యదర్శి, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్‌ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు మూల్యాంకనంలో భారీ అక్రమాలకు క్యామ్‌సైన్ తెరలేపిందని, హాయ్‌ల్యాండ్ వేదికగా మాన్యువల్ మూల్యాంకనమే చేపట్టలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. కానీ మూల్యాంకనం చేసినట్లు–గా నమ్మించేందుకు అర్హత లేని వ్యక్తులు, అనామకులు, గృహిణులను తాత్కాలికంగా నియమించుకుని నాటకం నడిపించింది. వారిని పోలీసులు విచారించగా తాము జవాబు పత్రాలను కనీసం తెరిచి చూడలేదని, క్యామ్‌సైన్ యాజమాన్యం చెప్పిన మార్కులు మాత్రమే వాటిపై నమోదు చేశామని వెల్లడిరచారు. ఈ క్రమంలో హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్–10 పంచవటి కాలనీలోని క్యామ్‌సైన్ మీడియా కార్యాలయంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు అధికారులు.. మధుసూదన్‌ను సుదీర్ఘంగా విచారించారు. ఈ కుంభకోణంలో ఆయన ప్రమేయంపై కీలక సమాచారం రాబట్టారు. విచారణ ముగిసిన అనంతరం మంగళవారం రాత్రి అతడిని అరెస్టు చేశారు.

## కెనాల్‌లో మునిగి వృద్ధురాలితో సహా ఇద్దరు పిల్లల మృతి

అనంతపురం: కల్లూరు గ్రామం విషాదం చోటు– చేసుకుంది. కెనాల్లో ఈతకు దిగి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కాగా ఒకరు వృద్ధురాలు.. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు, ప్రశాంతి దంపతులకు లిడియా(12), జాషువా(9) ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు తాడిపత్రిలో నివాసం ఉంటున్నారు. పాఠశాలకు సెలవులు రావడంతో కల్లూరులో నివాసం ఉంటున్న నాయనమ్మ నాగలక్ష్మమ్మ వద్దకు వచ్చారు. ఈ క్రమంలో నాగలక్ష్మమ్మతో కలిసి పిల్లలిద్దరు బుధవారం బట్టలు ఉతకడానికి కెనాల్ వద్దకు వెళ్లారు. అక్కడ పిల్లలు కెనాల్‌లో ఈతకు దిగారు. కెనాలో లోతు ఎక్కువగా ఉండటంతో పిల్లలు మునిగి పోతుండగా వారిని కాపాడటానికి నాగలక్ష్మమ్మ దిగింది. దీంతో ముగ్గురు మునిగి మృతి చెందారు. కెనాల్‌లో మతదేహాలను చూసిన స్థానికులు బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిమిత్తం మృత దేహాలను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# బలగాలకు పవన్ సెల్యూట్

మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిదని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమవంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కళ్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురు చూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.

# దేశంలో భయానక పరిస్థితులు లేవు

పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు– సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు.

అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.

## పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

ఈరోజు వైసీపీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో వైఎస్ జగన్ భేటీ– అయ్యారు. మీరంతా సమర్థులని భావించి మీకు ఈబాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ నిర్మాణంపై మీరు దృష్టిపెట్టాలి. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి. రీజినల్ కో–ఆర్డినేటర్లకు పార్లమెంటు– నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు. రీజినల్ కో–ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు– పరిశీలకులు పనిచేస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు–లో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంత మందిని ఎమ్మెల్యేలుగా గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీమీ పనితీరు ఆధారంగా మీకు మంచి మంచి పదవులు వస్తాయి. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం, బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. బూత్ కమిటీ–లు పూర్తయ్యేసరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు' అని వైఎస్ జగన్ చెప్పారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, కనీస మద్దతు ధర అందడం లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేది. ప్రైవేటు– కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం.. రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ధాన్యానానికి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్‌పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ మగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమం తప్పకుండా ఐదేళ్ల పాటు మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.

# తీరప్రాంత రైతులకు ఆదాయ వనరు : సముద్ర నాచు పెంచేలా ప్రణాళికలు

అమలాపురం: తీర ప్రాంత రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పర్యావరణ అనుకూలమైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు జిల్లాలో సముద్రపు నాచు సాగును అంటే సి వీడ్ ఫామింగ్ పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు నిపుణులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ప్రాజెక్టును అమలు చేయడానికి ముందడుగులు వేస్తున్నారు.సముద్రపు నాచు సాగు పైలెట్ ప్రాజెక్టుకు సంబంధించి బుధవారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తమిళనాడు మండపం లోని సిఎస్ఐఆర్, సిఎస్ఎం సిఆర్ఐలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న సముద్రపు నాచు జాతులలో అనుభవమున్న డాక్టర్ సతీష్, జిల్లా మత్స్యశాఖ, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ ఇతర నిపుణులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సముద్రపు నాచు పెంపకంతో రైతులకు సమాచాలకు పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా జిల్లాలో సముద్రపు నాచు పెంపకానికి శ్రీకారం చుడుతూ సముద్ర తీరం వెంబడి అనువైన ప్రాంతాలను ఎంపిక చేయడానికి అధ్యయన పర్యటనలు నిర్వహిస్తున్నట్లు– కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిరచారు.ఈ పైలట్ ప్రాజెక్టులో భాగంగా సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించడం ముఖ్యమైన అంశమన్నారు. సముద్రపు జలాలలో సంబంధిత సాగును చేపట్టాలా లేదా తీర ప్రాంతాలలో కత్రిమంగా ఉప్పునీటి చెరువులను ఏర్పాటు– చేసి సాగు చేసే అంశంపై నిపుణుల క్షేత్రస్థాయిలో పర్యటించి అనువైన ప్రదేశాలను గుర్తిస్తారని కలెక్టర్ తెలిపారు.సమావేశం అనంతరం కాట్రేనికోన మండలంలోని కొత్తపాలెం, పల్లం, నీళ్లరేవు, చిరయానం, గచ్చకాయలపొర, ఉప్పలగుప్తం మండలంలోని ఎన్ కొత్తపల్లి, ఎస్ యానాం, వాసాల తిప్ప, మామిడికుదురు మండలంలోని గోగన్నమఠం కరవాక గొల్లపాలెం తూర్పు పాలెం, సఖినేటిపల్లి మండలంలోని చింతల మోరి, కేశవదాసు పాలెం అంతర్వేది, గొంది ఎన్ రామేశ్వరం కొమరగిరిపట్నం ఓడరేవు రెబ్బనపల్లి తదితర గ్రామాలలో సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు డాక్టర్ సతీష్ నేతృత్వంలోని నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు మే 7 నుంచి 8 వరకు స్థల పరిశీలన చేపట్టడానికి బయలుదేరారు . మే 8 గురువారం రోజున క్షేత్రస్థాయి పర్యటన పూర్తి చేసుకొని జిల్లా కలెక్టర్కు పూర్తి అధ్యయన నివేదికను సమర్పించనున్నారు. ప్రధానంగా సాగు చేయనున్న సముద్రపు నాచు జాతులు కప్ప ఫైకస్ అల్వారెజీ : దీనిద్వారా కేరాజినన్ అనే పదార్థాన్ని పొందుతారు. ఇది ఆహార పదార్థాలు, ఔషధాలు, సౌందర్య సాధనాలలో స్థిరపదచే పదార్థంగా ఉపయోగిస్తారు.గ్రాసిలేరియా ఎడ్యులిస్ : దీని ద్వారా ఆగర్ అనే పదార్థాన్ని తయారుచేస్తారు. ఇది మైక్రో బయాలజీ లాభాలు, ఆహార పరిశ్రమ, ఔషధాల తయారీలో విస్తతంగా ఉపయోగిస్తారు. అంతేకాకుండా రెండు జాతులు కూడా పంటల సాగులలో రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పంటల వద్ధిని పెంచే సహజ ఉత్పత్తులైన జీవ వద్ధి ఉద్దీపకాలుగా కూడా ఉపయోగిస్తారు. ఆదాయం, పర్యావరణ ప్రయోజనాలుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సముద్రపు నాచు సాగు తీర ప్రాంత ప్రజలకు స్థిరమైన ఆదాయం కల్పిస్తుందన్నారు. దీంతోపాటు– కార్బన్ శోషణ చేయడం ద్వారా సముద్ర జీవవైవిధ్యం పెంపు, పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, నిధుల సమకూర్పుఅనువైన ప్రదేశాలను ఎంపిక చేసిన తర్వాత డిఆర్‌డిఎ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సముద్ర తీర ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, సాంప్రదాయ మత్స్యకారులు, యువకులలో ఔత్సాహికులను పర్యావరణ అనుకూల గ్రామీణ జీవనోపాధి ప్రోత్సాహక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వనున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రత్యేకతసమద్ధమైన సముద్ర జలాలు, అనుకూలమైన తరంగ ప్రవాహాలు, పుష్కలమైన పోషకాలు కలిగిన కోనసీమ తీర ప్రాంతం సముద్రపు నాచు సాగుకు అనుకూలమైనదని, పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అయితే ఇతర మండలాల్లోకి విస్తరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

# అర్హులకు అందని ఇందిరమ్మ ఇండ్లు

- అంతా మా ఇష్టం అడిగేదెవరు... ఆపేదెవరు - కాంగ్రెస్ నాయకుల ఇష్టాను రాజ్యం - నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకు ఫిర్యాదు

**డోర్నకల్/మరిపెడ మే 07(నినాదం న్యూస్)**

పేదలకు సొంతింటి కల కలగానే మిగిలిపోతుంది.. అర్హులకు కాకుండా అధికార పార్టీ వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు మరిపెడ మండలంలోని పలు గ్రామాల్లో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..మహబూబాబాద్ జిల్లా, వెంకంపాహాడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ రచ్చకు దారితీసింది. కాంగ్రెస్ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి ఇళ్లను తమకు అనుకూలమైన వారికి కేటాయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అధికారులు మేం చెప్పినట్టే చేయాలి.అంటూ కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ హుకుం జారీ చేయడం,మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరించడం గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది.ఇందుకేనా మేము ఎమ్మెల్యేని గెలిపించుకున్నది అంటూ గ్రామస్తులు నిలదీస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తుంటే,మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాడ్ గ్రామంలో మాత్రం కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ భూమి ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ, నిజమైన పేదలను విస్మరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే నుండి ఇళ్లు తీసుకొచ్చుకున్నానని,మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇల్లు ఇస్తాం మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై అధికారులు స్పందించి,విచారణ జరిపి నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు.ఎంపీడీవో సానుకూలంగా స్పందించి, విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తప్పెట్ల వెంకన్న,తప్పెట్ల విజయ్, తప్పెట్ల అర్జున్,తప్పెట్ల ఎల్లయ్య, తప్పెట్ల గాంధీ,తప్పెట్ల మల్లయ్య పాల్గొన్నారు...

**నిజమైన అర్హులకు అందని ఇందిరమ్మ ఇల్లు**

ప్రభుత్వాలు మారిన పేదోళ్ల బతుకు మారదు అనేదానికి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం డిఎస్ఆర్ జండాల తండాలో చోటు చేసుకుంది. నిజమైన ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందియ్యాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆశలను కొందరు కాంగ్రెస్ నాయకులు కావాలనే అడియాశలు చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం ఇస్తున్నారు.. ఇల్లు,ట్రాక్టర్,ఎక్కువ మొత్తంలో వ్యవసాయ భూమి



ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించారని అక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారు..తమ బాధను ఎవరికీ చెప్పుకోలో తెలియక అయోమయం పరిస్థితిలో ఉన్నారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఇందిరమ్మ ఇండ్లను నిజమైన పేదలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.. మరిపెడ మండల కేంద్రంలో కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఇష్టాను రీతిగా వ్యవహరిస్తున్నారన్నారు..

# ఆదర్శవంతంగా రఘునాథపాలెం మండలం తీర్చిదిద్దుతాం

## రఘునాథపాలెం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, మే07( నినాదం న్యూస్):**

ఆదర్శవంతంగా రఘునాథ పాలెం మండలం తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండల కేంద్రంలో పర్యటించి 30 లక్షలతో చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం మౌళిక సదుపాయ, కాంపౌండ్గో డనిర్మాణ పనులకు, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులు రెండు కోట్ల 33 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో రఘునాథపాలెం రైస్ మిల్ నుండి ఖమ్మం ఇల్లందు రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు ఒక కోటి 10 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రోడ్లపై నీరు రాకుండా చూసుకోవడం, రోడ్లపై ఆక్రమణలు జరగకుండా చూడాలని అన్నారు. ప్రజలు ఒప్పుకుంటే మెయిన్ రోడ్ విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, నాగపూర్ నుంచి అమరావతికు జాతీయ రహదారి వస్తుందని, భూములు కోల్పోయే రైతులకు ముందు 15 లక్షలు ఎకరానికి ఇస్తామని చెబితే, తాను కొట్లాడి 35 లక్షలు ఇప్పించానని మంత్రి అన్నారు. ఖమ్మం నగరానికి చుట్టు రింగ్ రోడ్డు వస్తుందని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఎకరానికి 35 లక్షలు ఇచ్చిన



దాఖలాలు లేవని, కేంద్ర ప్రభుత్వంతో తాను కొట్లాడి ఇప్పించానని, ఇదే జాతీయ రహదారికి ఆంధ్రప్రదేశ్ లో భూసేకరణ పరిహారం క్రింద 13 లక్షలు మాత్రమే వచ్చాయని తెలిపారు. రఘునాథపాలెం లోనే 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, వైద్య కళాశాల నిర్మిస్తున్నామని అన్నారు.విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ యంగ్ ఇండియా విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.రఘునాథ పాలెంలో స్టేడియం, ప్రపంచంలో 130 దేశాలలో విద్యాసంస్థలు నడిపే స్వామి నారాయణ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా గిరిజనులకు ఉచితంగా విద్య అందుతుందని అన్నారు.కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం అవుతుందని అన్నారు. మండలంలోని 36 చెరువులకు సమృద్ధిగా జూలై వరకు నీరు విడుదల అవుతుందని, అవసరమైన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని అన్నారు.నీటి సమస్య ఇకపై ఉండదని రైతులు లాభసాటి పంటల ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటలు సాగు ద్వారా ఆదాయం లభిస్తుందని, ప్రతి ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ కల్పించి డ్రిప్ సౌకర్యం మొక్కలు అందిస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, పేదలకు సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. బుగ్గ వాగు దగ్గర కాలువ పనులు ఆలస్యం అవుతున్నాయని లిఫ్ట్ పనులు చేపట్టామని, త్వరలో కాలువ పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. వర్షాలు ఉన్నప్పుడు గ్రావిటీ ద్వారా, లేని పక్షంలో లిఫ్ట్ ద్వారా ప్రజలకు తప్పనిసరిగా నీరు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను వినియోగించుకుంటూ సమాజంలో మనం నిలబడాలని, ప్రతిదానికి ప్రభుత్వం సహాయం చేయాలంటే కుదరదని, మనం కట్టే పన్నులు మాత్రమే మనకు వస్తున్నాయని మంత్రి తెలిపారు.అనంతరం మత్స్యకార మహిళా సహకార సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసారు.అంతకుముందు మంత్రి, వైద్య కళాశాల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి శంకుస్థాపన పనుల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బాలాపేట-బల్లెపల్లి వద్ద జరుగుతున్న కాల్వ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కూలీలు పెరిగారు... పనులేమో తగ్గించారు...

పనులు లేవంటున్న ఉపాధి హామీ సిబ్బంది - గ్రామాలలో వ్యవసాయ పనులు నిల్ - పనుల కోసం సిబ్బంది చుట్టూ తిరుగుతున్న కూలీలు

**కోదాడ (నినాదం):**

పెరుగుతున్న ఉపాధి హామీ కూలీలు. పాలకులు పనులు కుదించడంతో కూలీలు అవస్థలు పడుతున్నారు. ఒకవైపు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ పనులు పూర్తిగా బంద్ అయ్యాయి. మరోవైపు ఉపాధి హామీ పనుల కోసం వెళితే పనులు లేవంటూ ఉపాధిహామీ సిబ్బంది చెబుతున్నారని కూలీలు అవస్థలు పడుతున్నారు. ఇది సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిస్థితి. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే దాదాపు వ్యవసాయ పనులన్నీ పూర్తయ్యాయి. దీంతో గ్రామీణ ప్రాంతాలలో అనేక గ్రామాల నుంచి ఖమ్మం జిల్లాకు, ఆంధ్ర ప్రాంతంలోని వివిధ గ్రామాలకు మిర్చి పనులకు పెద్ద ఎత్తున కూలీలు వెళ్లారు. అక్కడ కూడా ఈ నెలతో పనులు పూర్తయ్యాయి. దీంతో గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు వెళ్లేందుకు కూలీలు క్యూ కడుతున్నారు. అయితే గత సంవత్సరం లాగా ఉపాధి హామీ పనులు కల్పించే పరిస్థితి ప్రస్తుత ఏడాది నుంచి లేవని, అనేక పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం నుంచి తొలగించారని ఉపాధి హామీ సిబ్బంది చెబుతున్నారని కూలీలు చెబుతున్నారు. గత ఏడాది వరకు వ్యవసాయ సంబంధ మరమ్మత్తు పనులు చేపట్టేవారు. ఈ ఏడాది ఆ పనులన్నింటినీ నిలిపివేశారు. కేవలం కొత్త పనులు మాత్రమే చేయాలనే నిబంధన విధించారు. దీంతో అనేక గ్రామాలలో కొత్తగా పనులు కల్పించే పరిస్థితి కనిపించడం లేదని ఉపాధి హామీ సిబ్బంది అంటున్నారు. గత 10 రోజుల నుంచి ఉపాధి హామీ కూలీల సంఖ్య రోజు రోజుకి గణనీయంగా పెరుగుతుంది. ప్రతిరోజు మండలాలలో 1000 నుంచి 1200 వరకు కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. వ్యవసాయ పనులు పూర్తిగా లేకపోవడంతో కూలీల సంఖ్య రోజుకి పెరుగుతూనే ఉంది.

**జిల్లాలో 2,61,106 జాబ్ కార్డులు...**

సూర్యాపేట జిల్లాలో 23 మండలాలలో 475 గ్రామపంచాయ



తీలో ఉన్నాయి జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 63 వేల జాబ్ కార్డులు ఉండగా వీటిలో 5,70,275 మంది కూలీలు ఉన్నారు.3, 34,539 మంది కూలీలు ఉపాధి హామీ పనిచేస్తున్నారు.. గ్రామాలలో ప్రతిరోజు 200 వరకు కూలీలు ఉపాధి పనుల కోసం వెళ్తున్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులకు వస్తామని కూలీలు ఉపాధి హామీ సిబ్బంది వద్దకు క్యూ కడుతున్నారు. దీంతో ఉపాధి హామీ సిబ్బంది కూలీలకు పని కల్పించలేక తల పట్టుకుంటున్నారు. కేవలం కొత్త పనులు మాత్రమే చేయాలని నిబంధన విధించడంతో గ్రామంలో కొత్త పనులు చేసే పరిస్థితి కనిపించడం లేదని, ఉపాధి హామీ సిబ్బంది అంటు న్నారు. కేవలం కొత్త పనులు మాత్రమే చేయాలనే నిబంధన విధించడం వల్లనే ఈ ఏడాది ఈ పరిస్థితి ఏర్పడిందని ఉపాధి హామీ సిబ్బంది అంటున్నారు. ఒకవైపు కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించలేక మరొకవైపు ప్రభుత్వం పెడుతున్న షరతులను అమలు చేయలేక తాము నలిగిపోతున్నామని ఉపాధి హామీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో కుదించిన పనులన్నింటినీ తిరిగి యథావిధిగా కొనసాగించాలని, అప్పుడే అడిగిన వారందరికీ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించగలగే అవకాశం ఉంటుందని ఉపాధి హామీ సిబ్బంది అంటున్నారు. ఇది ఇలా ఉండగా సుమారు 9 వారాల నుంచి ఉపాధి హామీ పనులు చేస్తున్నామని, కానీ కేవలం రెండు రోజుల క్రితమే రెండు వారాలకు సంబంధించిన వేతనాలు మాత్రమే తమ ఖాతాలలో వేశారని ఉపాధి హామీ కూలీలు తెలిపారు. మండు టెండలో ఉదయం ఏడు గంటలకు వెళ్లి 11 గంటలవరకు పనులు చేస్తున్నామని కూలీలు తెలిపారు. గతంలో ప్రభుత్వమే తమకు పనిముట్లు ఇచ్చేదని, ఈ ఏడాది ఆ పనిముట్లు కూడా ఇవ్వటం లేదని, తమ సొంతంగానే ఆ పనిముట్లు తెచ్చుకుంటున్నామని కూలీలు తెలిపారు. గతంలో ప్రతి ముగ్గురికి తట్ట, పారా, గడ్డపార, నీటి కోసం 15 రూపాయలు ప్రభుత్వం చెల్లించేదని ప్రస్తుతం దానిని ప్రభుత్వం తొలగించిందన్నారు. మండుటెండలో పనిచేస్తున్న కూలీలకు గతంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చేవారని, ప్రస్తుతం ఒక ప్యాకెట్ కూడా ఇవ్వటం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్ర..

**సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి..**



కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం రైతాంగ, వ్యవసాయ కూలీల జీవితాలను ధ్వంసం చేసేందుకు కంకణం కట్టుకుంది .వ్యవసాయానికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిందని, పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు ప్రతి బడ్జెట్లోనూ నిధుల కోత విధించి మెల్లిమెల్లిగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు.

# ఈ కార్యాలయానికి సహ చట్టం వర్తించదా..?

## కార్యాలయం ఒకటి.. సహ చట్టం బోర్డు మరొకటి - అధికారుల నిర్లక్ష్యంతో దరఖాస్తుదారులు అయోమయం

**వనపర్తి ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్)**

కార్యాలయం ఒకటైతే.. సహచట్టం బోర్డు మరొక కార్యాలయానిది.. ప్రతిరోజు అధికారులు కార్యాలయానికి వస్తున్న కనీసం సహచట్టం బోర్డు లేదని, మరొక కార్యాలయం బోర్డు ఉందని గమనించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయాల వెనక ఈడబ్ల్యుఐడీసీ (తెలంగాణ రాష్ట్ర విద్యా, మరియు సంక్షేమ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) సబ్ డివిజన్ కార్యాలయం ఉంది. ఈ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో పాటు కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్ ఉంటారు. గతంలో ఇక్కడ పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం ఉండేది. ఈ కార్యాలయం ఇక్కడి నుండి మార్చడంతో ఇందులో టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేశారు. అప్పట్లో ఈ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం బోర్డును పంచాయతీరాజ్ సబ్ డివిజన్ అధికారులు ఏర్పాటు చేశారు. కార్యాలయం మార్చి ఈడబ్ల్యుఐడీసీ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేసిన సహచట్టం బోర్డును మాత్రం ఏర్పాటు చేయలేదు. పంచాయతీరాజ్ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డే వచ్చి పోయే వారికి దర్శనమిస్తున్నది. ఈ డబ్ల్యూ ఐ డి సి అధికారులు సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ డబ్ల్యూ ఐ డి సి పరిధిలో జరిగే పనుల్లో నిధుల వివరాలు, ఖర్చు చేసిన నిధులు, పనుల్లో నాణ్యత, పారదర్శకత తదితర వివరాలు తెలుసుకునేందుకు సహ చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. కానీ ఈ కార్యాలయ అధికారులు సమాచార హక్కు చట్టం అధికారులు ఎవరో తెలవకూడదనా.. లేక నిర్లక్ష్యమా.. తెలియదు





కానీ బోర్డును మాత్రం ఏర్పాటు చేయకుండా సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమాచార హక్కు చట్టం బోర్డును ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు


**UNITY Small Finance Bank — Unity Small Finance Bank Limited**

కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతక్రజ్ (ఈ), ముంబయి - 400 098

**స్వాధీనతా ప్రకటన ((స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవమని కోరడమైనది.

కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని. రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.

సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. ఎలిమెంట్ ఇ7 రెస్టారెంట్ & బార్, 2. ఎస్.కె. జిఎం షరీఫ్, 3. అతియా ఉజ్మా<br>రుణఖాతా నెం.: USFBVJWLOAN000005014100<br>స్వాధీనతా రకం : లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 05.05.2025 | డిమాండ్ నోటీసు తేది.10.02.2025, తేది.03.02.2025 నాటికి రూ.3,58,58,229.66/- (రూపాయలు మూడు కోట్ల యాభై ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల ఇరవై తొమ్మిది మరియు పైసలు అరవై ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ ఇతర చార్జీలు. |
| **తనఖాపెట్టిన ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తుల వివరణ :** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కాప్రా మున్సిపాలిటీ ఉప్పల్ మండలం, మల్లాపూర్ గ్రామం, నర్సింహానగర్ లో గల కూలగొట్టిన డోర్ నెం.3-4-931/1, బ్లాక్ నెం.4, సర్వే నెం.లు 177/1, 179 మరియు 180 లలో 460 చ.గ.ల విస్తీర్ణం ఖాళీ ప్లాట్ నెం.71 గల స్థిరాస్తి యావత్తు. 460 చ.గ.ల విస్తీర్ణం గల ఆస్తి సరిహద్దులు (తనఖాపెట్టిన ప్రకారం) **ఉత్తరం:** 25' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.75/ఏ మరియు 71/ఏ, **పడమర:** పొరుగువారి ప్లాట్. | |
| 1. సిరి లేడీస్ టైలర్స్, 2. చుక్క పెదయాదయ్య, 3. చుక్క పెద్ద ఆండాలు<br>రుణఖాతా నెం.: USFBHYDLOAN000005008412<br>స్వాధీనతా రకం : భౌతిక స్వాధీనతా తేది: 02.05.2025 | డిమాండ్ నోటీసు తేది.18.07.2024, తేది.16.07.2024 నాటికి రూ.12,49,229/- (రూపాయలు పన్నెండు లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) + వర్తించు వడ్డీ ఇతర చార్జీలు. |
| **తనఖాపెట్టిన ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తుల వివరణ :** రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చౌటుప్పల్, జడ్పీ యాదాద్రి భువనగిరి, ఎంపి చౌటుప్పల్, చౌటుప్పల్ మున్సిపాలిటీ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, లక్కారం గ్రామంలో గల గ్రామకంఠం ఏరియా 207.00 చ.గ.లు లేదా 173.06 చ.మీ.లకు సమానమైన 36 చ.అ.ల ఆర్సిసి రూఫ్ మొత్తం ఏరియా (బిల్టప్ మరియు ఖాళీ స్థలంతో సహా) మరియు 684 చ.అ.ల ఎసిసి రూఫ్ బిల్టప్ ఏరియాతో ఇటుక గోడలతో నిర్మించిన ఇం.నెం.1-126 అసెస్మెంట్ నెం.1256200130 గల స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) : ఉత్తరం:** అగ్ర భుజంగం ఇంటి తర్వాత 3' లేన్, **దక్షిణం:** గైరా మారయ్య ఇంటి తర్వాత 3' లేన్, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** 12' వెడల్పు రోడ్డు. | |

తేది: 08.05.2025, ప్రదేశం: తెలంగాణ. సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


## ప్రభుత్వ పథకాలను పేదలకు
# పారదర్శకంగా అందిస్తాం
### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ....

**దమ్మపేట, మే 7 (నినాదం న్యూస్):**



చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో పేద ప్రజలకు ఆవాసం కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు మంజూరైనా ఇళ్లకు అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఇందిర మ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ పథకాల అమలులో ఎటువంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా పారదర్శకత పాటిస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తామన్నారు. పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూడటం తన ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ కుమార్, హౌసింగ్ జేఈ జి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HONBLE V JUNIOR CIVIJUDGE, C.C.C AT: HYDERABAD**

O.S.NO. 1908 OF 2025

**Between:**

Sri. Venna Sai Teja S/o.Late. V.Ajay Kumar Aged about 28 years, Occ: PVT Employee R/o. 8-3-966/22/1, Nagarjuna Nagar Colony, Po: Srinagar Colony, Hyderabad, Telangana -500073

**Plaintiffs**

And

All Concerned and another

**Defendants**

To,
All Concerned
Sir,
This is to inform you that my clients Sri. Venna Sai Teja S/o.Late. V.Ajay Kumar filed the above O.S. No.1908 of 2025 on the file of Hon'ble V th Junior Civil Judge City Civil Court at Hyderabad against you for Declaration. The said case is posted on 23-06-2025, therefore if any one is claiming to be the legal hair of Late. V.Ajay Kumar and of Late Venna Sangeetha may appear before the said Court on 23-06-2025 either in person or through an Advocate opposing the same.

**BY ORDER OF THE COURT**

**P.RAMACHANDRAN**
**ADVOCATE**

Address: Flat No.5, IInd Floor, Dharam Apartments, Opp: Begumpet, HYDERABAD-500038
Mobile: 9848257678


# అరుణోదయ 50 వసంతాల పరిపూర్తి స్ఫూర్తి సభ కరపత్రం ఆవిష్కరణ

**హైదరాబాద్, (నినాదం):** మే 12, 2025న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 50 వసంతాల పరిపూర్తి స్ఫూర్తి సభలు: హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రోజంతా జరుపుకుంటామని అరుణోదయ సంస్కృతిక సమాఖ్య రెండు రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలు విమలక్క అన్నారు.1974 మే 12న ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో అమరులు కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ చొరవతో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏర్పడిందని. 2024 డిసెంబర్ 14, 15 తేదీల్లో హైదరాబాద్ లోనే తన 50 వసంతాల సభలను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేసుకుంది. అయితే తన 50 ఏళ్ళ చరిత్రను, కృషిని, పరిస్థితిని సృజించుకునే పనితో పాటు 'అరుణోదయం' అనే సావనీర్ను ఆవిష్కరించుకోవడం. అలాగే అరుణోదయ డాక్యుమెంటరీని, విప్లవ ప్రజా సంస్థల 50 ఏళ్ల ప్రస్థానపు పాటను ప్రదర్శించుకుంటూమనీ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క తెలిపారు. 50 ఏళ్లుగా ఒక విప్లవ సాంస్కృతిక సంఘంగా ఉన్నా అరునోదయ ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొంటూ



పనిచేస్తుంది అని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్సూర్ అన్నారు ఆపరేషన్ కగార్ పేరుతోటి ఆదివాసుల పైన జరుగుతున్న విధ్వంసాన్ని ఆపాలని అలాగే ప్రభుత్వం నక్సలైట్లతో శాంతి చర్చలకు ముందుకు రావాలని తెలిపారు. అరుణోదయ 50 ఏళ్ళ పరిపూర్తి స్ఫూర్తి ముగింపు సభలకు ముఖ్య అతిథులుగా సినీ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, చెన్నై రైటర్ మీనా కందస్వామి సహా పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పోతుల, ఉపాధ్యక్షులు అనిత, రాష్ట్ర కమిటీ సభ్యులు లింగన్న, రాకేష్, చిన్నన్న, గంగా,నూతన్, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

- ఊహించినంతగా పనులు జరగలేదు – 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనులు నిర్వహించండి
- సకాలంలో పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు – దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు

**భూపాలపల్లి బ్యూరో / మహాదేవపూర్ మే 7, ( నినాదం న్యూస్):**

ఈనెల 15 నుండి కాళేశ్వరం క్షేత్రంలో జరిగే సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావుఅధికారులకు ఆదేశించారు. కాళేశ్వరం వద్ద జరుగుతున్న సరస్వతీ పుష్కరాల అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవా దాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఊహించింది ఒకలా ఉంటే చూసింది ఒకలా ఉందని 24 గంటలు మూడు షిఫ్టులలో నిర్వహించాలని సకాలంలో పనులు పూర్తి కాకపోతే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పనులలో రేపు అన్న పదం వాడొద్దని ప్రతిరోజు చాలా ముఖ్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తున్నదని ప్రాధాన్యతకు తగ్గట్టు పనులు పూర్తి చేయాలని ఆదేశం చారు. ముఖ్యమంత్రి పుష్కరాల ఏర్పాటు పనులను అడిగి తెలుసుకున్నారు అని బాధ్యత తీసుకోవాలని సూచించారని తెలిపారు. పనుల్లో జాప్యం జరిగితే చర్యలు తప్పవని, గతంలో జరిగిన గోదావరి కృష్ణ పుష్కరాలను దృష్టిలో పెట్టు కొని భక్తులకు ఎలాంటి సమస్యలు రాకుండా భక్తులు సంతో షంగా పుష్కర స్నానాలు ఆచరించేలా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించి వారికి విధులు కేటాయించి పర్యవేక్షణ చేయాలని అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. మరుగుదొడ్లు చాలా బాడ్ కండిషన్లో ఉన్నా యని వేగం పెంచాలని తెలిపారు పుష్కరాలను మోడల్గా చేయా లని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునేలా పనులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలు జిల్లాల నుండి ప్రజాప్రతినిధులు న్యాయవాదులు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని ఫుడ్ కోర్టు స్టాళ్లు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయా లని తెలిపారు. 12 రోజుల పాటు సందడిగా పండుగ వాతావరణం పుష్కరాలు నిర్వహించాలని సూచించారు. విఐపి ఘాట్ రోడ్డు బార్కేటింగ్ చేయాలని సూచించారు ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ టి ఆర్ ఎఫ్ టీమ్లను ఏర్పాటు చేయాలని అన్ని రోడ్లు మరమ్మత్తులు చేసి గుంతలు లేకుండా పూర్చాలని సూచించారు. దేవాదాయ ఇంజనీరింగ్ శాఖల అధికారుల విధులు చాలా ముఖ్యమైనదని పుష్కరాలు పూర్తి అయ్యేవరకు అధికారులు సిబ్బందికి ఎలాంటి సెలవులు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ అనుమతి కార్య స్థానం విడిచి వెళ్లొద్దని అంకిత భావంతో పనిచేయాలని. ప్రతిరోజు 5000 మందికి ఉచిత అన్నదానం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు.



**గోదావరిలో వ్యర్థాలను తొలగించండి : కలెక్టర్ రాహుల్ శర్మ**

ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని సరస్వతి మాత విగ్రహం ప్రారంభోత్సవం,పుష్కర స్నానం, దర్శనం, హారతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. గోదావరిలోని వ్యర్థాలను వెంటనే తొలగించాలనిఅధికారులకు ఆదేశించారు. పారిశుద్ధ్యం మంచినీరు మరుగుదొడ్లు రహదారుల మరమ్మత్తులు విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారి గ్రావెల్ చేయాలని తెలిపారు.

**పుష్కరాలు మన రాష్ట్ర పండగ: ఎస్పీ కిరణ్ ఖరే**

సరస్వతి పుష్కరాలు మన రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం సచివాలయంలో సమావేశం నిర్వహించి మంత్రులు దేశానిర్దేశం చేశారని క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారని ఆయన తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని వాళ్లు వీళ్లు చేయలేదని చెప్పకుండా రేయింబవళ్లు అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి పుష్కరాలనువిజయవంతం చేయాలని సూచించారు.





# భారత్ గర్జన ... సింధూరం మెరిసింది....

సంపాదకీయం

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనుల్లో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు. సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ – భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో టెర్రరిస్టులు దాక్కున్న తొమ్మిది కలుగుల్లోకి దూరి భారతీయ విస్ఫోటక అస్త్రాలు నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న టెర్రరిస్టులు ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే వుంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫెళఫెళార్భటులతో శత్రుభూమిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి అని తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడిరది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదుల కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీలు– ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్ని చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దన్నుగా నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువారాల పాటు పకడ్బందీగా తెరవెనుక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్‌కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కరణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం.

ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్ళీ కల్లో కూడా వూహించడానికి భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎదుట తిలకం దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్‌కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజలకు అర్ధరాత్రి వేళ పాక్‌పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్ష్యిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్‌తో నిరంతరంగా ఉగ్రవాదులను ఎగదోస్తోంది. నాకేం తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్‌ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్ధరాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మోడీ భేటీ

- ఆపరేషన్ సిందూర్‌పై వివరించిన ప్రధాని
- నేడు అఖిలపక్ష సమావేశానికి ప్రభుత్వం పిలుపు

**న్యూఢిల్లీ, (నినాదం):** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడిరది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపు నిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు– సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తదితరులు ఈ భేటీకి హాజరుకానున్నారు. మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాల–కై–నా తమ మద్దతు ఉంటు–ందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ప్రస్తుత పరిణామాలపై కాంగ్రెస్ నేతలు ఈ భేటీ–లో చర్చించనున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు, డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష చేపట్టనున్నారు. ఈ భేటీ–కి జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమబెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరుకానున్నారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిరది. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది. ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు– వార్తలొస్తున్నాయి. బవహల్పూర్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు– తెలుస్తోంది.

## పాక్‌తో యుద్ధ పరిస్థితులు

ప్రధాని మోడీ విదేశీ పర్యటనలురద్దు

**న్యూఢిల్లీ, (నినాదం):** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో భారత ప్రధాని మోడీ చేపట్టాల్సిన పలు విదేశీ పర్యటనలు రద్దయ్యాయి. రద్దుకు గల కారణాలను కేంద్రం వెల్లడిరచిన ప్పటికీ దేశీయ అంశాలకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా విదేశీ పర్యటనలు రద్దైనట్టు– తెలుస్తోంది. ఈ నెలలో క్రోయేషియా, నార్వే, నెదర్‌ల్యాండ్స్ పర్యటించాల్సి ఉండగా ఇదీ రద్దైంది. మరో రెండు రోజుల్లో చేపట్టాల్సిన రష్యా పర్యటనను కూడా ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు. నాజీలపై సోవియట్ యూనియన్ విజయాన్ని పుస్కరించుకుని మే 9 విక్టరీ డే వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనాల్సి ఉండగా పర్యటన చివరి నిమిషంలో రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని రష్యా ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. భారత్ తరపున మరో అధికారి హాజరు కావొచ్చని అన్నారు. పహల్గాం దాడికి కారణమైన పాక్ ఉగ్రమూకలను అంతమొందించేందుకు భారత్ దయాది దేశంలోని ఉగ్రస్థావరాలపై సైనిక దాడులు బుధవారం అర్ధరాత్రి1.44 గంటలకు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం తొమ్మిది స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 70కి పైగా ఉగ్రవాదులు అంతమయ్యారు. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటు–ంబసభ్యులు 10 మంది కూడా అంతమయ్యారు. ఇదిలా ఉంటే, ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత ప్రధాని మోదీ రాష్ట్రపతి ముర్ముతో సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడిరచారు. అంతకుమునుపు, కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని పరిస్థితిని సమీక్షించారు. ఇక పహల్గాం బాధితుల తరుపున ప్రతీకారం తీర్చుకున్న త్రివిధ దళాలను దేశప్రజలు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ప్రముఖులు మొదలు సామాన్యులకు సోషల్ మీడియావేదికగా సెల్యూట్ చేస్తున్నారు.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్

**ఉగ్రదాడులతో ఉపేక్షించరాదని నిర్ణయం - ఉగ్రమూకల శిక్షణ స్థావరాల సమచారాం సేకరణ - లక్ష్యిత దాడులను సురక్షితంగా పూర్తి చేసేలా వ్యూహం**

**న్యూ ఢిల్లీ, (నినాదం):** హల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంత కాలం ఎంతో ఓపికగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్ష్యిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్–2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబ సభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50–100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు–.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడిరగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూ కశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50–100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం. మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు– చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమీర్ హమ్జా, అబ్దుల్ రెహ్మాన్ అబ్ది, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మాన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ –టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారా గ్లైడిరగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు– ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20–25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు– ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్–రాజౌరి–రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ–మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమ నార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు– ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీజరార్ ఈ



కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు– ఎన్ఐఏ వెల్లడిరచింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలు పెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతోపాటు– బోర్డర్ యాక్షన్ టీ–మ్, స్నైపింగ్ –టె–క్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు. కొండల ప్రాంతంలో ఉండే ఈ క్యాంప్‌లో నాలుగు గదులు, బ్యారక్‌లు ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు– సమా చారం. వీటితోపాటు– ఉగ్రవాదులకు బ్రెయిన్ వాష్ చేసేందుకు అవసరమైన ప్రచార సామగ్రి పెద్దఎత్తున ఇక్కడ నిల్వ చేస్తారు. ముజఫరాబాద్ లోని షవాయ్ నాలా క్యాంప్. ఇది 2000 సంవత్సరం నుంచి పనిచేస్తోంది. దీనికి హుజైఫా బిన్ యెమెన్, బైత్ ఉల్ ముజాహిద్దీన్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తంగ్ధర్ సెక్టార్‌లో సరిహద్దుకు 30 కిలోమీటర్ల పరిధిలో షవాయ్ లష్కరే క్యాంప్ ఉంది. ఈ ముఠాకు కీలకమైన క్యాంప్ ఇది. లష్కరే కమాండర్ అబు దుజానా దీనికి ఇన్‌ఛార్జి.

# ఆపన్నులకు అండగా...రెడ్ క్రాస్ సంస్థ




రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు వెనక ఒక మానవతా మూర్తి స్ఫూర్తి ఉంది. స్విస్ పౌరుడు జీన్ హెన్రీ డునాంట్ 1859 లో ఒక వ్యాపార పర్యటనలో, ఆధునిక ఇటలీలో సోల్ఫెరినో యుద్ధం పరిస్థితులకు డునాంట్ సాక్షిగా నిలిచాడు. ఆ యుద్ధంలో 40వేల మంది మరణించారు, అధిక సంఖ్యాకులు గాయపడ్డారు. గాయపడిన వారికి సాయం అందకుండా, రక్షణ లేకుండా పోయిన హృదయ విదారక దృశ్యాలు కళ్ళారా చూశాడు. తన జ్ఞాపకాలు, అనుభవాలను ఎ మెమరీ ఆఫ్ సోల్ఫెరినో పుస్తకంలో రికార్డ్ చేశాడు. ఆ సంఘటన 1863 లో ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ కమిటీ (ఐసిఆర్సి) ఏర్పాటుకు ప్రేరణనిచ్చింది. యుద్ధా లు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే "రెడ్‌క్రాస్ సొసైటీ". ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సేవా సంస్థలన్నింటిలో అతి పెద్దది. అది మానవతా ఉద్యమంగా రూపు దిద్దుకుంది. అలా ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల సమస్యలతో బాధ పడుతున్న, పేదలను ఆదుకోవాలనే ఉద్దేశం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవానికి ప్రేరణగా నిలుస్తున్నది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ వ్యవస్థాపకుడు హెన్రీ డునాంట్ మే 08, 1863లో జన్మించారు. ఆయన గౌరవార్థం ఆయన జయంతి రోజున ఈ ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. హెన్రీ డునాంట్ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కూడా. హెన్రీ డునాంట్,1859 జూన్ 24న వ్యాపారం పని మీద లావర్ది నగరానికి వెళ్ళాడు. ఆ సమయంలో ఫ్రాన్స్ ఆస్ట్రియాల మధ్యన జరుగుతున్న యుద్ధం వల్ల గాయపడిన వేలాది స్త్రీ పురుషులు ప్రథమ చికిత్స లేక మరణించడం చూశాక, హృదయ విదారకమైన దృశ్యం అయన మనస్సులో చెరగని ముద్ర వేసింది. తన స్వంత పని మరచిపోయి ఆపదలోనున్న వారందరికీ సహాయం చేశాడు. యుద్ధం ముగిసాక ఆయన ప్రజలందరికీ ... "యుద్ధాలలో గాయపడిన వారందరికి, తక్కిన వారందరూ సహాయం చేయాలి. ఇది మానవ ధర్మం." అని విజ్ఞప్తి చేశాడు. ఆయన విజ్ఞప్తి ప్రజలందరినీ ఆకట్టుకుంది. 1864లో జెనీవాలో అంతర్జాతీయ సమావేశం జరిగింది. రెడ్ క్రాస్ సంస్థాపనకు 14 దేశాలు తమ అంగీకారాన్ని తెలిపాయి. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత 14 వ అంతర్జాతీయ సదస్సులో అంతర్జాతీయ కమిషన్ శాంతికి ప్రధాన సహకారిగా రెడ్‌క్రాస్‌ను ప్రవేశ పెట్టింది. టోక్యోలో 1934లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ట్రూస్ సూత్రాలను ఆమోదించారు. అనంతరం రెడ్ క్రాస్ ను వివిధ ప్రాంతాలలో కూడా వర్తింప జేశారు. యుద్ధాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే రెడ్‌క్రాస్ సొసైటీ. తొలి రోజుల్లో యుద్ధాల్లో గాయపడిన సైనికులకు సేవ చేయడానికి మాత్రమే ఇది పరిమితమై ఉండేది. ఇంచుమించు ప్రపంచంలోని అన్ని దేశాలలోను రెడ్ క్రాస్ శాఖలు, యుద్ధ సమయాలలో, శాంతి కాలం లోను నిర్విరామంగా పనిచేస్తునే ఉంటాయి. జాతి, కుల, మత విచక్షణా భేదం లేకుండా నిస్సహాయులకు ఇది సేవ చేస్తుంది.

శాంతి కాలంలో రెడ్ క్రాస్ కార్య కలాపాలు...ప్రథమ చికిత్స, ప్రమాదాలు జరగకుండా చూడడం, త్రాగే నీటిని పరిశుభ్రంగా ఉంచటం, నర్సులకు శిక్షణ నివ్వడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నడపటానికి మంత్రసానులకు శిక్షణ, వైద్య శాలలను స్థాపించడం, రక్త నిధులు సేకరించడం, మొదలైన పనులు చేస్తుంటుంది. 1965 వియన్నాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో, మానవత, నిష్పాక్షికత, సమ తౌల్యత, స్వతంత్రం, వాలంటరీ సేవ, ఐక్యత, విశ్వజనీ యత...ఏడు ప్రాథమిక సూత్రాలు ఆమోదింపబడినవి. ఈ సూత్రాలను ఉద్యమం మొత్తంలో అమలు పరచాలని తీర్మానించ బడింది.1986 లో జరిగిన సదస్సులోనూ మార్పులు చేర్పులు జరిగాయి. 1876 నుండి 1878 వరకూ జరిగిన రష్యా – టర్కీ యుద్ధ సమయంలో ఉస్మానియా సామ్రాజ్యం రెడ్ క్రాస్ కు బదు లుగా రెడ్ క్రెసెంట్ ఉపయోగించింది. క్రాస్ గుర్తు క్రైస్తవ మతానికి చెందినదని, దీని ఉపయోగం వలన తమ సైనికుల నైతిక బలం దెబ్బతింటుందని టర్కీ ప్రతిపాదించింది. రష్యా ఈ విషయంలో సంపూర్ణ అంగీకారాన్ని ప్రకటించింది. 1929 జెనీవాలో జరిగిన సదస్సులో 19వ అధికరణ ప్రకారం ఆమోదం పొంది, స్విడ్జర్లాండ్ దేశపు జాతీయ జెండాలోని ఎర్రని బ్యాక్‌గ్రౌండ్‌లో తెల్లని క్రాస్ ను తారుమారు చేసి తెల్లని బ్యాగ్‌డ్రాప్‌లో ఎర్రని క్రాస్‌ను లోగోగా ఏర్పరిచారు. అనేక దేశాలలో రానురాను దీని ఉపయోగం సాధారణ మయినది. రెడ్ క్రాస్ ప్రైవేట్ సంస్థ కింద 1863 లో స్థాపించిన, అలాగే 1919 లో స్థాపింపబడిన, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ (ICRC), అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్ సంఘాల సమాఖ్య (IFRC), స్విట్జర్లాండ్ లోని జెనీవా నగరంలో ప్రధాన కేంద్రంగా అనుబంధ సంస్థలు పనిచేస్తున్నాయి. హెన్రీ డ్యూనాండ్‌కు 1901లో తొలి నోబెల్ శాంతి బహుమతి లభించింది. రెడ్‌క్రాస్ సంస్థ 1917, 44, 63 సంవత్సరాలలో మూడు సార్లు నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకుంది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్ ఉద్యమం ఒక అంతర్జాతీయ మానవతా వాద ఉద్యమం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సేవాసంస్థ లన్నింటిలో రెడ్ క్రాస్ సొసైటీ అతి పెద్దది. ఈ సంస్థలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 9.7 కోట్ల మంది సభ్యులు (కార్యకర్తలు) ఉన్నారు. మానవతా వాదాన్ని, మానవుల జీవితాలను, ఆరోగ్యాన్ని కాపాడడానికి అనునిత్యం శ్రమిస్తూ వుంటారు. జాతి, మత, కుల, వర్గ, వర్ణ, వయో భేదాలు లేకుండా సత్సంకల్పంతో పనిచేస్తూ వుంటారు. అత్యవసర పరిస్థితుల నుండి వారి ప్రాణాలను రక్షించడానికి రెడ్ క్రాస్ సంస్థలు ఎంతో కృషి చేస్తాయి. మానవతా దృష్టితో ప్రారంభమైన ఈ రెడ్‌క్రాస్ ఉద్యమంలో నేడు ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటున్నాయి. భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ 1920లో స్థాపించబడి, ఢిల్లీ ప్రధానకేంద్రంగా విశేష సేవలు అందిస్తూ, ప్రజాదరణ పొందుతున్నది. ఇండియన్ రెడ్‌క్రాస్ దేశ వ్యాప్తంగా 700కి పైగా శాఖల నెట్‌వర్క్‌ను కలిగి ఉన్న స్వచ్ఛంద మానవతా సంస్థ.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# మోహినీ ఏకాదశి

విష్ణువు, తన స్త్రీ అవతారమైన మోహినీ రూపాన్ని ధరించిన రోజును మోహినీ ఏకాదశిని హిందువులు జరుపు కుంటారు. ప్రతి సంవత్సరం వైశాఖ మాసం శుక్ల పక్షాన, పదకొండవ రోజున జరుప బడుతుంది. దేవ దానవుల క్షీర సాగర మథనంలో , అమరత్వాన్ని ఇవ్వగలిగిన అమృత భాండం ఉద్భవించింది. కానీ ఈ అమృత భాండం తమకే సొంతం కావాలని భావించిన దేవ దానవుల మధ్య జరిగిన పోరులో, దానవుల చేతికి అమృత భాండం చిక్కితే వారు అమరులవడం వలన, వారి చేష్టల వల్ల లోకాలు అల్లకల్లోలమవుతాయని భావించిన దేవతలు, మహా విష్ణువే సమస్యకు పరిష్కారాన్ని చూపాలని వైకుంఠ నాథుని ఆశ్రయించారు. దానవులతో భౌతికంగా యుద్ధానికి దిగడం కన్నా, తెలివితో జయించవచ్చని భావించిన విష్ణువు, అప్సరస వంటి మోహినీ రూపాన్ని ధరించాడు. మోహినీ అనగా ఆకర్షణ అని అర్థం కూడా. అప్సరసను తలపించే అందంతో దానవుల దృష్టిని తనవైపు తిప్పుకోగలిగిన మోహిని , దానవులకు అనుమానం రాకుండా దేవతలకు అమృతాన్ని అందివ్వడంలో సఫలీకృతమైంది. ఆ కారణం చేతనే దేవతలు అమరులయినట్లు పురాణ కథనం. మోహిని ఏకాదశి గొప్పతనాన్ని మొదట రాముడికి వసిష్ఠుడు; అలాగే యుధిష్ఠిరుని శ్రీ కృష్ణుడు వివరించారు. మోహిని ఏకాదశి వ్రతాన్ని ఆచరిస్తే...తీర్థయాత్రలను సందర్శించడం, దాతృత్వం ఇవ్వడం లేదా యజ్ఞాలు చేయడం ద్వారా సాధించిన వాటి కంటే చాలా ఎక్కువ అని నమ్ముతారు. ఉపవాసం ద్వారా వెయ్యి ఆవులను దానం చేయడం ద్వారా సాధించినంత కీర్తిని పొందుతారని చెపుతారు. రోజంతా నిష్ఠతో దేవుని భక్తి శ్రద్ధలతో పూజించి ఉపవాసం ఉండడం ద్వారా ఆర్థిక నష్టాలకు స్వస్తి పలికి ఆరోగ్యకర, లాభదాయక జీవనానికి మార్గం సుగమం అవుతుందని భక్తుల నమ్మకం. వ్రతాన్ని ఆచరించే వారు జనన మరణ చక్రం నుండి విముక్తి తద్వారా మోక్షాన్ని పొందుతారని విశ్వాసం. దశమి సాయంత్రం నుండి ద్వాదశి సూర్యోదయం వరకు ఉపవాస దీక్షను చేయవలసి ఉంటుంది. ఏకాదశి మరియు ద్వాదశి మధ్య రాత్రి సమయంలో జాగరణ సూచించ బడినది. విష్ణువును పూలతో పూజించుట, విష్ణు సహస్ర నామం పఠించడం, భజనల్లో పాల్గొనడం, దేవాలయాలకు వెళ్ళడం, మరియు హారతిని సమర్పించి భక్తులకు ప్రసాదాన్ని పెట్టడం ఆచరణీయం. దాన ధర్మాలు చేయకుండా ఏకాదశి వ్రతం పూర్తి కాదు. అర్హులైన... పేదలకు లేదా అవసరమైన వారికి దాన ధర్మాలు చేయడం విధిగా సూచించ బడినది. తద్వారా అన్నదానాలు, గోవుల పంపిణీ, నిత్యావసర వస్తువుల పంపిణీ వంటివి చేయడం ద్వారా ఉపవాస దీక్షను విరమించవచ్చు. ఎక్కువ సేపు ఉపవాస దీక్ష చేయలేని వారు, ఆరోగ్యం సరిగ్గా లేని వారు, వయసు పైబడిన వారు ఉపవాస దీక్షలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం లేదా విరమించు కోవడమే అన్ని విధాలా శ్రేయస్కరం. మధుమేహ, ఇతర దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు, జీర్ణ సంబంధ సమస్యలు మొదలైనవి ఉన్నవారు ఉపవాసాల విషయంలో జాగరూకతతో ఉండాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల.... 9440595494**

# సామాజిక సేవలకు ప్రతిరూపం దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి. దేశభక్తు రాలిగా, సామాజిక సేవా తత్పరు రాలుగా ... మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచి పోయారు. తెలుగు ప్రజలు గర్వించ దగిన ఉన్నత భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి. వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ. మేధావిగా, న్యాయ కోవిదు రాలుగా, మానవతా వాదిగా, ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా నిలిచిన ఆ ఉక్కు మహిళ దుర్గాబాయ్ దేశ్ ముఖ్. ఒక బాలికగా జాతీయోద్యమానికి ప్రేరేపితురాలై, జాతిపిత, చాచా నెహ్రూ లాంటి జాతీయోద్యమ నేతల మన్ననలను అందు కున్నారు. గాంధీజీ ఆంధ్ర రాష్ట్ర పర్యటనకు విరాళాల సేకరణ కోసం కాకినాడ వచ్చినపుడు ఆయన ప్రసంగాన్ని తెలుగులో చేసిన అనువాదానికి గాంధీజీ అభినందనలకు పాత్రు లైనారు. ఆ సందర్భంలో విరాళాలు సేకరించడమే కాక, మహాత్ముడు అడిగితే తన చేతి బంగారు గాజులు కూడా సమర్పించిన త్యాగమయి. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రెసు మహాసభలకు టికెట్టు లేకుండా వచ్చిన జవాహర్లాల్ నెహ్రూను అనుమతి లేదని వెనక్కి పంపిన ధీశాలి. దుర్గాబాయ్ చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచు కున్నారు. తన 12 యేండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం చేశారు. ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సీ (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్) లోని రాజమండ్రిలో, 1909 జూలై 15 న సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రామారావు, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసుల వారికీ విద్యాబోధన అందించారు. బెనారస్ విశ్వ విద్యాలయం నుండి మెట్రి క్యులేషన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), 1942లో ఎల్. ఎల్.బి పూర్తిచేసింది. న్యాయశాస్త్ర చదువు పూర్తయ్యాక మద్రాసులో హైకోర్టులో సాధన ప్రారంభించారు. న్యాయ కోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా పేరు గాంచారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష కూడా అనుభవించారు. భారతదేశ రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్ పర్సన్ గా వ్యవహరించారు.1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా, ఢిల్లీలో బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పని చేశారు.

## ఘనంగా వాసవీ మాత జయంతి వేడుక



**నేరేడుచర్ల మే07(నినాదం న్యూస్):**
నేరేడుచర్ల వాసవి వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో బుధవారం వాసవి మాత జయంతిని స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు,కుంకుమ పూజ,గోపూజ నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు.అనంతరం ప్రధాన కూడలి వద్ద చలివేంద్రం లో తవిడిశెట్టి రామ నరసయ్య అయిత ముత్తయ్యల జ్ఞాపకార్థం అయిత శంభులింగం ఉదయలక్ష్మి కృష్ణ సుమంతు ముక్క ప్రదీప్ జ్యోతిర్మయిలు పులిహోర, మంచినీరు, మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి,డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణకుమారి,జిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్ చార్జి రాచకొండ శ్రీనివాసరావు,పండుగలు సాంప్రదాయాల జిల్లా ఇన్ చార్జి వీరవల్లి శ్రీలత,జిల్లా వాసవి మాత పారాయణం ఇన్ చార్జి కందిబండ వాసంతి,డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్షణ్,జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు,వాసవి క్లబ్ అధ్యక్షులు అయిత కృష్ణ సుమంత్,ప్రధాన కార్యదర్శి గరిణె వాసు,ట్రెజరర్ చెరుకు రాము,వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి,ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత,ట్రెజరర్ రేపాల ఊర్మిళ,కందిబండ నర్మద,దేవరశెట్టి జ్యోతి,తడకమల్ల స్వామి,మాశెట్టి సైదయ్య,పోలిశెట్టి వెంకటేశ్వర్లు,ఊటుకూరి నటరాజ్,కట్టమూరి మధు,పాల్వాయి గోపాలకృష్ణ, అనంతల సత్యనారాయణ,కందిబండ హరి,పైడిమర్రి వాసు,చందా కిషన్,కృపాకర్,కూల్ డ్రింక్ అనిల్ తదితరులు పాల్గొన్నారు



## చింతపల్లిలో పట్టపగలే చోరీ



**చింతపల్లి, మే 7(నినాదం న్యూస్) :**
తాళాలు వేసి ఉన్న ఇంట్లో పట్టపగలే దొంగలు చొరబడి నగదు, బంగారం దోచుకుపోయిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై భీమనమోని యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం,మండల కేంద్రానికి చెందిన కుక్కడాల వెంకన్న దంపతులు ఇంటికి తాళాలు వేసి పనికి వెళ్లారు. సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలను పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న బీరువ తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న నాలుగున్నర తులాల బంగారం ఆభరణాలతో పాటు కొంత నగదును దోచుకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో వెంకన్న అత్త భారతమ్మ ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగలగొట్టి ఉండడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. కుటుంబ సభ్యులు ఇంట్లో చోరీ జరిగిందని గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి నాంపల్లి సీఐ రాజు,ఎస్ఐ యాదయ్యలు చేరుకొని వివరాలు సేకరించారు. సంఘటన స్థలాన్ని క్లూస్ టీం పరిశీలించి వివరాలను సేకరించింది. వెంకన్న ఇంటి పక్కనే ఉన్న పాల్వాయి నిరంజన్ ఇంట్లో కూడా తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో నగదు వెతకగా ఏమి లభ్యం కాకపోవడంతో వెనుతిరిగి వెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి



**నేరేడుచర్ల మే07(నినాదం న్యూస్):**
తెల్ల దొరలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతిని బుధవారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసిన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విప్లవ వీరుడు అల్లూరి అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి జరుపుకుంటున్నామని మన్యం ప్రజల జీవన స్థితిగతులను చూసి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విప్లవం మొదలు పెట్టారని,అమాయకులైన మన్యం ప్రజలను చేరదీసి వారిని చైతన్య పరచి తెల్లదొరలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని రగిలించి వారి గుండెల్లో నిద్రపోయాడని,తెలుగు రాష్ట్రాల్లో విప్లవ శంఖం పూరించిన తొలి తెలుగు వీరుడు ఆంధ్ర అల్లూరి సీతారామరాజు అని ఆయన గుర్తు చేసుకున్నారు.బ్రిటిష్ పాలకుల అకృత్యాలను ఎండగట్టి, బ్రిటిష్ వారు ఈ దేశం నుంచి వెళ్లిపోవాలని సింహ గర్జన చేసి 27 సంవత్సరాల నిండు యవ్వనంలో భరతమాత స్వేచ్ఛ స్వతంత్ర కోసం విలువైన తన ప్రాణాలను త్యాగం చేశాడని,నేడు భారతదేశంలో ఉన్న ప్రతి యువకుడు అల్లూరి ఆశయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను,ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్,బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,సిఐటియు మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి,కార్మిక నాయకుడు అనగంటి మీనయ్య ఎర్రమళ్ళ శ్రీనివాస్,పాల్గొన్నారు.

## ఎదురెదురుగా ఢీకొన్న ద్విచక్ర వాహనాలు

### -ప్రమాదంలో ఒకరి పరిస్థితి విషమం



రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన కోదాడ మండల పరిధిలోని ఆడ్లూరు క్రాస్ రోడ్ వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఎర్రవరం గ్రామానికి చెందిన సూరేపల్లి గోవిందరావు కోదాడలో కిరాణా సరుకులు తీసుకొని తన స్వగ్రామం ఆయన ఎర్రవరం గ్రామం వెళ్తున్న క్రమంలో మేళ్లచెరువు నుండి కోదాడ వైపు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో గోవిందరావు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుని 108 సాయంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాల తరలించారు పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మంలోని ప్రభుత్వ వైద్యశాల తరలించారు.

## పుట్టమధుకర్ మాట్లాడిన అసత్య ఆరోపణలను ఖండించిన సింగిల్ విండో చైర్మన్



**మల్హర్ మే 07 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం కేంద్ర పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్ రావు పల్లి బొడ్రాయి వద్ద ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ మలహర్రావు అలాగే సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య యువజన కాంగ్రెస్ నాయకులు మండల రాహుల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడ్డం క్రాంతి గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకట స్వామి మాట్లాడుతూ నిన్న మంథని నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జి పుట్ట మధుకర్ మాట్లాడిన అసత్యపు ఆరోపణ మాటలను కాంగ్రెస్ పార్టీ పరంగా తీవ్రంగా ఖండిస్తూ వారు చేసినటువంటి అసత్యపు మాటలను వెనక్కి తీసుకొని ఈ యొక్క గ్రామ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలి కాంగ్రెస్ పార్టీకి కూడా క్షమాపణ చెప్పాలని వారిని డిమాండ్ చేస్తున్నాం ఈ ప్రాంత ప్రజానీకానికి అనునిత్యం పనిచేసుకుంటూ అప్పుల కుప్పలో ఉన్నటువంటి రాష్ట్రాన్ని చక్కదిద్దుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఈ ప్రాంతం నుండి గెలిచినటువంటి మంథని నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీధర్ బాబు మంచి పనులను ఓర్వకుండా అక్కడక్కడ నలుగురిని పోగుచేసుకొని గ్రామాలలో తప్పు తడకలుగా మాట్లాడుతూ ఇష్టారాజ్యంగా వ్యవరిస్తూస్తున్నటు వంటి తీరును మేము ఖండిస్తున్నాం! ఇలాంటి మళ్లీ పుణవృతం కాకుండా తప్పుడు విధానాలను ప్రజలకు నేర్పకుండా ఒక మంచి సమిష్టిగా పాలన అందిస్తున్నటు వంటి మా నాయకుల పైన తప్పుడు మాటలు మాట్లాడితే ఇకపైన ఊరుకునేది లేదు ఖబర్దార్ అని చెబుతూ "ఆయన మాట్లాడిన ప్రతి మాటకు జవాబుదారితనంగా ఈ గ్రామాలలో ప్రతి వ్యక్తికి గవర్నమెంట్ నుండి వచ్చిన పథకాలకు సంబంధించి అర్హులైన ప్రతి వ్యక్తికి ఈరోజు 200 యూనిట్ల ఫ్రీ కరంటే కావచ్చు సన్నబియ్యం మే కావచ్చు రుణమాఫీ కావచ్చు మహిళా సంఘాలకు రుణమాఫీ గాని ఎలా తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ శ్రీధర్ బాబు గారిది అనే విషయాన్ని మేము పూర్తిగా ప్రజల ముందు పెడుతున్నాము ఇలాంటివి ఓర్వకుండా వారు ఏదో రోడ్డు చేసిన మని వచ్చి రాని మాటలు చెప్పి అడ్డగోలుగా తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ ఊరేగుతున్న నాయకులకు మేం సవాలుగా చెబుతున్నాం మా సార్ మంత్రి వచ్చిన తర్వాతనే ఆ యొక్క ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకొచ్చాము మరి మీరు పది సంవత్సరాలు పరిపాలనలో ఉండి తీసుకురానటువంటి పనిని మా నాయకులు తీసుకువచ్చి దానికి సంబంధించిన నాలుగు కోట్ల చిల్లర డబ్బులు ఏవైతే ఉన్నాయో వాటన్నిటిని కూడా ఫారెస్ట్ వారికి కట్టించి మెప్పించి ఒక చట్టబద్ధమైన రీతిలో పనిచేసుకుంటూ వెళ్తా ఉంటే ఇలా చేసేవారిని ఏం చేస్తలేరు అనుకుంటూ తప్పుడు మాటలు మాట్లాడుతున్నటువంటి నాయకులకు ప్రజలే మొన్నటి ఎలక్షన్స్ బుద్ధి చెప్పారు మళ్లీ బుద్ధి చెబుతారు మీకు అని మేము తెలియజేస్తూ 'ఇలాంటి మళ్లీ మళ్లీ జరగకుండా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం మా నాయకులను గాని మా పార్టీని గాని ఏమైనా అంటే మాత్రం ఊరుకునేది లేదు అని టిఆర్ఎస్ నాయకులకు హెచ్చరించడం జరుగుతుంది ! ఈ కార్యక్రమంలో గడ్డం వేణు , బండారి నర్సింగరావు ,పోలం రవి గాజ తిరుపతి జోడు సదయ్య పొలం మల్లయ్య కుమార్ ఉరుకొండ శేఖర్ మల్లయ్య సాయి కుమారస్వామి ప్రశాంత్ శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేసిన అధికారులు


**వనపర్తి ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ లో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరంగాపూర్ లో అర్హతలకు మించి వైద్యం చేస్తున్న రెండు ప్రథమ చికిత్స కేంద్రాలను సీజ్ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. శ్రీనివాసులు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా బృందం తనిఖీలు నిర్వహించింది. డిఈఎంఓ రవికుమార్, ఎంపిహెచ్ ఈఓ అశోక్, ఎంపీహెచ్ నర్సింగరావు, సీనియర్ అసిస్టెంట్ కేఎం. మధుకర్ లు పెబ్బేరు, సూగూరు, శ్రీరంగాపూర్ లలో ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీలు చేశారు. అర్హతలకు మించి వైద్యం చేస్తున్న



రెండు ప్రథమ చికిత్స కేంద్రాలను వారు సీజ్ చేశారు

## ఆధ్యాత్మికం ...ఆహ్లాదకరం








**మంగపేట, మే 07 ( నినాదం న్యూస్ ) :** ప్రకృతి అందాల నడుమ ఆధ్యాత్మికతకు నిలయమై అటు భక్తులను, ఇటు పర్యాటకులను ఆకట్టుకుంటుంది రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన శ్రీహేమాచల లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం. ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామంలో హేమాచల క్షేత్రం (మల్లూరు గుట్ట)పై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలుగజేస్తుంది. సహజ సిద్ధంగా ఉన్న చింతామణి జలపాతం, కొండపై ఉన్న అటవీ వృక్ష సంపద అందాలు, బండ రాళ్లతో ఉన్న ఆలయ ప్రాంతం ప్రకృతి ప్రేమికుల మనసులు దోచుకుంటాయి. శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ దేవాలయానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాక మహారాష్ట్ర ,చత్తీస్ఘడ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలి వస్తుంటారు.

**ఆలయ చరిత్ర .....**
శాతవాహన వంశానికి చెందిన దిలీప్ కర్ణి పరిపాలనలో ఈ ఆలయం బయటపడిందని చరిత్ర ద్వారా తెలుస్తుంది. ఆలయ సమీపంలోని చింతామణి జలపాతం 365 రోజులు నిత్యం ఒకే రీతిన పారుతుండడం హేమాచల క్షేత్రం ప్రత్యేకత. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న అనేక రకాల వృక్షాలు మొదళ్ళ నుండి చింతామణి జలధార ప్రవహిస్తుండడంతో చింతామణి జలం సేవిస్తే పలు రోగాలు తగ్గుతాయని భక్తులకు అపార నమ్మకం. హేమాచల క్షేత్ర పరిసర ప్రాంతాలలో వేలాది రకాల ఆయుర్వేద వనమూలికలు, వృక్షాలు ఉన్నాయని గుర్తించిన అటవీ శాఖ హేమాచల క్షేత్రంపై గతంలో మెడిసినల్ ప్లాంట్ ను సైతం ఏర్పాటు చేసింది.

**పొడవైన రూపం ......**
స్వయంభువుగా వెలసిన శ్రీహేమాచల లక్ష్మీనరసింహ స్వామి మూల విరాట్ 9.4 అడుగుల ఎత్తులో ఉంటుంది. శ్రీహేమాచల లక్ష్మీ నరసింహ స్వామికి ప్రతీ శని, ఆది, సోమవారాలలో నువ్వుల నూనెతో తిల తైలాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సంతానం లేని వారు స్వామి వారికి తిల తైలాభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారి నాభి వద్ద ఉన్న ద్రవాన్ని(నాభిచందనాన్ని) ప్రసాదంగా స్వీకరిస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల విశ్వాసం.

**క్షేత్ర పాలకుడిగా ఆంజనేయ స్వామి ......**
శ్రీహేమాచల క్షేత్రానికి ఆంజనేయ స్వామి క్షేత్ర పాలకుడు. శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంకు వెళ్లే మార్గంలో గుట్టకు ఎడమ ప్రక్కన సుమారు అర కిలో మీటరు దూరంలో ఆంజనేయ స్వామి ఆలయం ఉంది. శిఖాంజనేయ స్వామి రూపంలో 7.6 అడుగల ఎత్తులో ఉన్న ఈ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని రెండవ శతాబ్ధంలో ప్రతిష్టించినట్టు శాసనాల ద్వారా తెలుస్తుంది.


**దైత వద్ద భక్తుల విడిది .....**
హేమాచల క్షేత్రం పైకి వెళ్లే భక్తులకు మొదట దైత అమ్మవారు (వనదేవత) దర్శనమిస్తారు. కొండపై ఉన్న ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులు దైత అమ్మవారి సమీపంలో విడిది చేస్తారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, జాకెట్, గాజులు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. భక్తులు దైత అమ్మవారికి కోళ్లను, మేకలను బలిస్తారు.



**ఆకట్టుకునే ఆలయ పరిసరాలు .......**
హేమాచల క్షేత్రంపై ఉన్న వృక్షసంపద, ఆలయం సమీపంలోని కోనేరు, చింతామణి జలపాతం, ఆలయ ప్రాంగణంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయం, హేమాచల క్షేత్రం కొండ పైనుండి సమీప గ్రామాల అందాలు పర్యాటకులను, సందర్శకులను ఆకట్టుకుంటాయి.

**నేటి నుండి బ్రహ్మోత్సవాలు ......**
ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పౌర్ణమి సందర్భంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు (మల్లూరు జాతర) అంగరంగ వైభవంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆదిలక్ష్మి చెంచులక్ష్మి అమ్మవార్లకు కల్యాణం నిర్వహిస్తారు. ఈ ఏడాది మే 8 నుండి 17 వరకు పది రోజుల పాటు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా మే 12న స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరుగుతుంది.

**తగిన ఏర్పాట్లు చేస్తున్నాం...**
**- శ్రవణం సత్యనారాయణ (ఆలయ కార్యనిర్వా హణాధికారి ) :**



మే 8వ తేది నుంచి మే 17 వరకు పది రోజులు నిర్వహిం చనున్నస్వామివారి బ్రహ్మోత్సవాలకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తుల కోసం చలువ పందిర్లు, త్రాగునీరు , వైద్య వైద్య శిబిరం తదితర ఏర్పాట్లు చేస్తున్నాం. బ్రహ్మోత్సవాల సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాం.








## పాకిస్తానీలు ఎవరైనా ఉంటే వారి దేశానికి పంపించాలి

### -ఎమ్మార్వోకు వినతి



**కోదాడ (అనంతగిరి), మే 7(నినాదం న్యూస్):**
భారతదేశంలో అక్రమంగా నివసిస్తూ నివాసం ఏర్పాటు చేసుకున్నటువంటి పాకిస్తానీలను అనంతగిరి మండల వ్యాప్తంగా ఎవరైనా ఉన్నట్లయితే తక్షణమే బహిష్కరించి వారిని తిరిగి వారి దేశం పంపేలా చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మార్వో హిమబిందుకు గురువారం లిఖితపూర్వకంగా మండల బిజెపి నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

## నూతనంగా ఎన్నికయిన బీజేపీ మండల అధ్యక్షుడికి సన్మానం



**నేరేడుచర్ల మే 07(నినాదం న్యూస్):**
నూతనముగా ఎన్నికైన నేరేడుచర్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చింతకుంట్ల రాజేష్ రెడ్డి ని మాజీ మండల అధ్యక్షులు జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్థనబోయిన విజయకుమార్ వారి నివాసంలో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ...మండలంలో ఐదు సంవత్సరాలు ఎన్నో ఆటుపోట్లకు తట్టుకుంటూ కార్యకర్తల సహకారంతో పార్టీ పెద్దల అండతో మండలంలో ఎన్నో ప్రజల పక్షాన ఉద్యమాలు,తప్పు జరిగితే అధికార పార్టీని నిలదీస్తూ ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయడంలో నా వంతు కృషి చేశాను అని అన్నారు. అదేవిధంగా నూతన అధ్యక్షులు పార్టీని మండలంలో అధికార దిశగా అడుగులు వేసే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు తోడుగా ఉండాలని కోరారు.పార్టీని ముందుకు నడిపించడంలో ఎల్లప్పుడూ తోడుగా ఉంటామన్నారు.ఐదు సంవత్సరాలు ఎలాగైతే తోడుగా ఉన్నారో నూతన అధ్యక్షునికి తోడుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో మన బలం నిరూపించుకునేలా పని చేయాలని కార్యకర్తలకు సూచన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ మండల ప్రధానకార్యదర్శి పగిడి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి దిద్దకుంట్ల విజయ్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల్లో బిజెపి పై విశేష స్పందన

### -కాంగ్రెస్ పై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లింది
### -బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ



**వనపర్తి ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్) :**
ప్రజల్లో బిజెపిపై విశేష స్పందన లభిస్తుందని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మి ఓటు వేస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నదని జిల్లా బిజెపి అధ్యక్షుడు డి. నారాయణ విమర్శించారు. బుధవారం వనపర్తి మున్సిపాలిటీలోని రెండవ వార్డులో మార్నింగ్ వాక్ నిర్వహించారు. కుమ్మరి వీధి, నడిమిగేరి, రజక వీధి, బ్రాహ్మణ వీధుల్లో ఇంటింటికి తిరిగి వార్డులో ఉంటున్న బిజెపి నాయకులను, కార్యకర్తలను సమన్వయపరుస్తూ వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పుణ్యమా అని సన్న బియ్యం వస్తున్నాయని, చేతివృత్తుల వారికి సబ్సిడీ రుణాలు ఇస్తున్నారని, పీఎం విశ్వకర్మ ద్వారా చాలామందికి ట్రైనింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసి లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందని ప్రజలు తమకు వివరించారని ఆయన తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, పట్టణ ఇన్చార్జ్ బి. శ్రీశైలం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటమో ని కృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి నవీన్, రెండవ వార్డు ఇంచా ర్జ్ అలివేలమ్మ, కేశవాచారి, కూన శ్రీకాంత్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అమ్మవారి జయంతి ఉత్సవాలు



నిజామాబాద్ ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్): శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా కిసాన్ గంజ్ ఆర్యవైశ్య పట్టణ సంఘంలో నిర్వహించిన వేడుకలకు ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రతేక పూజ కార్యక్రమాలు, అమ్మవారికి నామకరణ,డోలారోహనం,అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య కుల దైవం అయినా శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా ఇతరదేశాల్లో ఉన్న ఆర్యవైశ్య సోదరి,సోదరీమణులు జరుపుకోవడం హైందవ జాతి జీవన విధానం,సనాతన హిందూ ధర్మాన్ని రక్షిండమే అవుతుందన్నారు. వాసవి మాత ఆశీర్వాదంతో భారత్ - పాకిస్తాన్ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో దేశం సుభిక్షంగా ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక పంటలు పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘ పెద్దలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నిజామాబాద్ ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్): నిజామాబాద్ నగరంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి 15 చెక్కులను దాదాపు 12 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోనీ పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయన్నారు. పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామని, రుణమాఫీ చేసి చూపించామని, రైతు భరోసా అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాజీవ్ యువ వికాసం పథకముద్వర నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి దక్కుతుందన్నారు.

## శేఖర్ కుటుంబానికి ఆర్థికసాయం



ఆళ్లపల్లి,మే 7 నినాదం న్యూస్ : మల్కపురి శేఖర్‌కు మిత్రబృందం ద్వారా దహన సంస్కారాలకు, దశదినకర్మలకు 50,000/-అక్షరాలా యాభై వేల రూపాయలు. 1క్వింటా బియ్యం అందచేసిన ఆళ్లపల్లి మండల మిత్రులు, యువత, శ్రేయోభిలాషులు. వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, నవీన్,బిక్షం, పయూమ్, సోషల్ మీడియా ద్వారా తెలపడంతో మిత్రులందరు సకాలంలో స్పందించి వెంటనే తోచినంత ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. మిత్రులారా ఆళ్లపల్లి కే గర్వకారణం వీరు చేసిన ఆర్థిక సహాయం మీరు చూపిన దాతృత్వం జిల్లాలోనే ప్రజలను అలోచింప చేసింది. ఇలా కూడా మిత్రులు సహాయ పడతారా అని వారి బంధువులు సంతోషంతో ఉప్పొంగి కన్నీరు పెడుతున్నారు.ఒక పేదవాడు మల్కపురి దహన సంస్కారాలు దశదినకర్మలు ఎలా చేస్తారు అనుకున్నారు. కానీ మిత్రులు సోషల్ మీడియా ద్వారా ఆర్థిక సహాయం కావాలని కోరినప్పుడు మిత్రులు మండల వ్యాప్తంగా స్పందించి ఫోన్ ఫే ద్వారా 50,000/-రూపాయలు, క్వింటా బియ్యంవచ్చాయి.ఇది నిజమైన మిత్ర ధర్మం. ఇది దాతృత్వం అంటే ఎవరమైన ఒకనాడు చనిపోయే వారమే కానీ ఇలా ఉన్నంతలో సాయం చేయడం అనేది అందరి వల్ల కాదు. అకొందరిలో మనం వున్నాం మిత్రులారా హృదయ పూర్వక ధన్యవాదములు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

## ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన



నిజామాబాద్ ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్): నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఐక్యవేదిక ఆధ్వర్యంలో అందాల పోటీలకు వ్యతిరేకంగా కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. 72 మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలని ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఆందోళనలు ఉధృతం చేస్తున్నాయి. ఈ సందర్భంగా నాయకులు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సంధ్య,ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు అరుణ,స్త్రీ ముక్తి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పోసాని,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్నహత్యలు, అత్యాచారాలు, దాడులు, విద్య,వైద్యం, ఉద్యోగం,ఉపాధి, అవుట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు,ఇండ్ల నిర్మాణం,పింఛను వీటి మీద దృష్టి పెట్టకుండా మిస్ వరల్డ్ అందాల పోటీల మీద ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రంలో ఉన్న పెట్టుబడిదారులకు, ఆదాయం పెంచే పోటీలపై ప్రత్యేక దృష్టి పెట్టడం సీఎం మానుకోవాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకన్న ముందు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తరువాత అమలు పరుస్తారేమో అని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న వారందరికీ నిరుత్సాహపరిచే విధంగా ఈ పోటీలను పెట్టడం కరెక్ట్ కాదని మహిళా సంఘాలు, సీఎంకి లేఖలు పంపినా కూడా ఆలోచన విధానంలో ఎలాంటి మార్పు లేకపోవడం బాధాకరం అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు గోదావరి,నాయకులు అమూల్య,మంజుల,గీత, పిఓడబ్ల్యు కార్యదర్శి భారతి, నాయకులు సంజన,లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజు, పిడిఎస్యు జిల్లా నాయకులు సంతోష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీటీయూ ఆధ్వర్యంలో డీఈవోకు సన్మానం



నిజామాబాద్ ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్): రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల ఎంసీహెచ్ ఆర్డీలో మూడు రోజులపాటు నిర్వహించిన ట్రైనింగ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి పురస్కారం అందుకున్న జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కుమార్ ను బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డీఈవోను సంఘం నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ,అసోసియేట్ అధ్యక్షుడు ఎ.మోహన్,గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు,కోశాధికారి రాజు,గౌరవ సలహాదారులు రమణ స్వామి,మాక్లూర్ మండల బీసీటీయూ అధ్యక్షుడు గంగోనె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల కలలను నిజం చేస్తాం

- పేదల కోసం 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం
- గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి





మణుగూరు,మే 7 (నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రాబోవు నాలుగేళ్లలో ఇందిరమ్మ కలను నిజం చేస్తూ, నిరుపేదల కోసం 25 లక్షల ఇందిరమ్మఇల్లు నిర్మించి తీరుతామని గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పినపాక మండలంలో పర్యటిస్తూ గొట్టెల గ్రామంలో నిరుపేద గిరిజనుల కోసం నిర్మించే ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలను ఆదుకునే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నట్లు పొంగులేటి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా నిరుపేదలకు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసే దిశగా వ్యూహరచన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిరుపేదలను గుర్తించి వారికి కావలసిన ఇల్లు తెల్ల రేషన్ కార్డులు పెన్షన్లు అందించే విధంగా ప్రభుత్వం ఇప్పటికే క్రింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని గతంలో వాళ్ళు చేసిన పొరపాట్లని సరిదిద్దే క్రమంలో అధికారులు తల మొలకలై ఉన్నారని ఆయన అన్నారు. అర్హత లేని వాళ్ళకి ఇష్టానుసారంగా రేషన్ కార్డులు పెన్షన్లు సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రభుత్వంపై మోయలేని భారం మోపడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చేఆదాయం గత ప్రభుత్వం చేసిన పాపాలకి వడ్డీలు కట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆ విధంగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వము కేవలం పేదలను గుర్తించి రాబోవు నాలుగేళ్లలో 25 లక్షలు ఇందిరమ్మ ఇల్లునిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు తగ్గకుండా పేదలకు నిర్మించి ఇస్తామని ఆయన పేర్కొన్నారు. మొదటి విడతగా నాలుగు లక్షల 50 వేల ఇళ్లను విడుదల చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని అది తూచా తప్పకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అప్పులు కుప్పలుగా నింపేసి గత ప్రభుత్వ పెద్దలు ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకుంటూ మా ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయినా రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న మెల్లమెల్లగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుపరచుకుంటూ వస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను తప్పనిసరిగా అమలు చేసి తీరుతామని ఇందులో ఎవరికీ ఎటువంటి సందేహాలు ఉండనక్కర్లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్ష పార్టీలన్నీ బురదజల్లే ప్రయత్నం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏది నిజం ఏది అబద్ధం అనే విషయంలో ప్రజలే తుది తీర్పుఇస్తారని కాంగ్రెస్ ప్రభుత్వ నీకిప్రజలే బాసులని మరెవ్వరూ ఉండరని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేసే తప్పిదాల వలన సాగునీటి ప్రాజెక్టులు కాళేశ్వరం లాంటి ఇరిగేషన్ ప్రాజెక్టులన్నీ నిర్వేదముగాపడి ఉన్నాయని రైతులకు ఎంత మాత్రం ఉపయోగపడటం లేదనే విషయము ప్రతిపక్ష పార్టీలకు తెలియని విషయం కాదని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాదిరిగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో మాదిరిగా ప్రజల ముందు మొసలి కన్నీరు కార్చటం విడ్డూరంగా ఉందని ఆయన ఆరోపించారు. ఎందరో మేధావులు విద్యార్థులు సామాజికవేత్తలు ప్రాణాలు బలిగొని తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు కుప్పలుగా మార్చేసి చేతులు దులుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీపై ఎదురు దాడి చేస్తున్నారని అని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఏం జరిగింది ఇప్పుడు ప్రభుత్వంలో ఏం జరుగుతుందనే విషయం ప్రజలకు క్షుణ్ణంగా తెలుసని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు డిసిసి బ్యాంక్ చైర్మన్ తుళ్లూరు బ్రహ్మయ్య, బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధికారులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

# దేశం జోలికొస్తే సహించేది లేదు





- బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి
- ఆపరేషన్ సిందూర్ విజయం పట్ల హర్షం

వైరా, మే 7 (నినాదం న్యూస్): వైరా నియోజకవర్గ కేంద్రంలోని కామిశెట్టి ఫంక్షన్‌హాల్‌లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కుల గణన, జనగణన అవగాహన సదస్సుకు పొంగులేటి సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత వైరా పట్టణంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేశ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నరేంద్ర మోడీతో పాటు, దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేస్తూ ఆపరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న సైనికులకు మనోధైర్యంతో పాటు, ఆశీస్సులు అందించాలని ప్రత్యేకంగా యాగం చేసి పూజలు నిర్వహించారు. అనంతరం వైరా అయ్యప్ప ఆలయంలో దేశ రక్షణ కోసం దీవెనలు అందించాలని కోరుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కామిశెట్టి ఫంక్షన్‌హాల్‌లో పార్టీ నూతన మండల అధ్యక్షుడు మనుబోలు వెంకట క్రిష్ణ అధ్యక్షతన జరిగిన జనగణన, కుల గణన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. దేశ పౌరుల జోలికొస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అనేలా ప్రధాని నరేంద్ర మోడీ చర్యలు ఉన్నాయని ఆయన అన్నారు, ముఖ్యంగా పహల్గాం దాడి జరిగిన వారంలోనే ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం నిర్వహించి, 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి దేశ సత్తా చాటారని మోడీ ప్రభుత్వంతో పాటు, భారత సైనికులను అభినందించారు. ముఖ్యంగా పహల్గాం దాడిలో హిందువులా ముస్లింలా అని గుర్తించి మరీ హత్యాకాండను కొనసాగించిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ చెంపపెట్టులాంటిదని, అవసరమైతే ఈ విషయంలో యుద్ధానికి కూడా వెనకాడే ప్రసక్తే లేదనేది మోడీ సంకల్పంగా అభివర్ణించారు. పాకిస్తాన్‌తో పాటు ఆదేశానికి సహకరిస్తున్న చైనా, శ్రీలంక దేశాలు కూడా బుద్ధిగా ఉండాలని, లేనిపక్షంలో తీవ్ర మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ జనగణన, కులగణనలాంటి సంక్షేమ కార్యక్రమాలతో పాటు, ఆపరేషన్ సిందూర్‌లాంటి ప్రతీకార కార్యక్రమాలకు కూడా భారత్ వెనుకాడబోదనే సంకేతాలు ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన ప్రధాని నరేంద్ర మోడీతో పాటు, భారత సైన్యానికి కృతజ్ఞతలు ఆయన తెలిపారు. దేశ పౌరుల సంరక్షణ కోసం భారత రక్షణశాఖ చేస్తున్న కృషిని కొనియాడారు. మోడీని స్ఫూర్తిగా తీసుకొని బిజెపి శ్రేణులు ప్రణాళికాబద్ధంగా పార్టీ అభివృద్ధికి, దేశ సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత కామిశెట్టి కళ్యాణ మండపం వద్ద నరేంద్రమోడీ, భారత సైనికుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం దేశ రక్షణ కోసం. సైనికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని పార్టీ శ్రేణులతో పొంగులేటి సుధాకర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. జిల్లా నుండి నూతనంగా నియమితులైన 10 మండలాల అధ్యక్షులను ఈ సందర్భంగా బిజెపి జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావులు శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మాంచారు.

ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత అభివృద్ధికి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, నున్నా రవి కుమార్, మందడపు సుబ్బారావు, అల్లిక అంజయ్య, దొడ్డా అరుణ, మణి, పమ్మి అనిత, వీరవెల్లి రాజేష్, నల్లగట్టు ప్రవీణ్, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ.డి.సి. సెంటర్‌లో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలి



ఖమ్మం, మే 07( నినాదం న్యూస్): మే 10 లోపు ఈ.డి.సి. సెంటర్ నందు పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రపంచ బ్యాంకు మద్దతుతో తెలంగాణ ప్రభుత్వం ఎం.ఎస్.ఎం.ఈ. పనితీరును పెంచడం, వేగవంతం చేయడం కోసం (ఆర్.ఏ.ఎం.పి ) ర్యాంప్ కార్యక్రమం క్రింద జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ వద్ద ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ సెంటర్ (ఈ.డీ.సి) లను ఏర్పాటు చేస్తుందని, ఈ.డి.సి. సెంటర్లు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల మార్కెట్ పెంపు, రుణాల సమీకరణ, అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాయని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసే ఈ.డి.సి. కేంద్రాల వద్ద ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని దరఖాస్తులను ఆహ్వానిస్తుందని కలెక్టర్ తెలిపారు. మేనేజర్ కు వయో పరిమితి 32 ఏళ్ళ వయస్సు, 5 నుంచి 10 సంవత్సరాల అనుభవం, అసిస్టెంట్ మేనేజర్ కు 27 ఏళ్ళ వయస్సు, 3 నుంచి 5 ఏళ్ళ అనుభవం ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్, కామర్స్ లేదా ఇంజనీరింగ్ బ్యాక్ గ్రౌండ్ తో పూర్తి చేసుకున్న అభ్యర్థులు మే 10 లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరాల కోసం %ఙఙఙ.అఱఎంఎవ.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్ సైట్ లేదా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, పరిశ్రమల శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## త్రిశక్తి రూపిణీ “వాసవి కన్యకా పరమేశ్వరి” అమ్మవారు





- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, మే 7 (నినాదం న్యూస్): వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రిశక్తి స్వరూపిణీ అయిన శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరీ జననం ధర్మం, అహింస, సత్యం, స్త్రీ గౌరవానికి ప్రతీక, అమ్మవారి కృపా కటాక్షలతో ప్రజలంతా సంతోషంగా, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. గోదావరి హొమ్స్ నందు 132 - జీడిమెట్ల డివిజన్ గోదావరి హొమ్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు మాధవ రెడ్డి, రమాచార్యులు, నిర్వాహకులు బిక్షపతి గుప్తా, యోగేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, వెంకటేశం గుప్తా తదితరులు ఈ వేడుకలను నిర్వహించారు.

**సుభాష్ నగర్‌లో..**

130 - సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ లో నిర్వహించిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ జయ ప్రకాశ్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ శంకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఆర్.సంతోష్ కుమార్ గుప్తా, జాయింట్ సెక్రటరీ వి.శ్రీనివాస్ రావు గుప్తా, ట్రెజరర్ అశోక్ కుమార్ గుప్తా తదితరులు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు బల్ రామ్ రెడ్డి, గుబ్బాల లక్ష్మీనారాయణ, దుర్గ రావు, శ్రీనివాస్ రాజు, దుబాయ్ శ్రీను, శేషు, శేషాచారి, వెంకటాద్రి నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షురాలు లక్ష్మీ, బిఆర్ఎస్ జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో చండీ హెూమం వాసవి మాత జయంతోత్సవం



అల్వాల్, మే 7 (నినాదం న్యూస్): అల్వాల్ పట్టణ పరిధి సాయిసూర్య ఎంక్లేవ్, ఫేజ్ - 2, మురళీ కృష్ణ కాలని, వాసవి టెంపుల్ రోడ్డు, ( ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు)లో ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ సమేత నగరేశ్వర స్వామి దేవస్థాన, విగ్రహ ప్రతిష్టా మహెూత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా నాల్గవ రోజు బుధవారము అధివాస ఉత్థాపన, ప్రాతఃకాల పూజ, నిత్య బలిప్రదానం, విగ్రహములకు అభిషేకములు, అధివా సాంగ హెూమములు, చండీ హెూమం, వాసవిమాత జయంతోత్స వం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేసా రు. సాయంత్రం శయ్యాధివాసము ప్రదోషపూజ, వేద స్వస్తి, పూర్ణా హుతి, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా తపస్య డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్య నృత్య ప్రదర్శన, తీర్థ ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవా లయ కమిటీసభ్యులు, ఆర్యవైశ్య సంఘం అల్వాల్‌సభ్యులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 7 (నినాదం న్యూస్): పహల్గం ఉగ్రదాడికి ప్రతీకారంగా మంగళవారం అర్ధరాత్రి పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిక్షణా శిబిరాలపై భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ దాడులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే స్పందిస్తూ మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించి వేయాలని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.మానవాళికి నష్టం కలిగించే ఏ ఉన్మాదం, ఉగ్రవాదం లాంటి సంస్థలు భారత గడ్డపై, భారతీయులపై చర్యలకు ఉపక్రమించాలంటేనే వెన్నులో వణుకు పుట్టేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు తమ ప్రాణాలను పనంగా పెట్టి వీరోచితంగా పోరాడిన భారత సైన్యానికి అండగా ఉందామని, భారతీయుడైనందుకు గర్విస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానందు వివరించారు.

## ఘనంగా అల్లూరి వర్ధంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివేకానంద్



కుత్బుల్లాపూర్, మే 7 (నినాదం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 - సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ చౌరస్తాలో నిర్వహించిన మన్యం దొర అల్లూరి వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధైర్యం, త్యాగం, దేశభక్తి, స్వాతంత్ర పోరాటంలో చిరస్మరణీయంగా నిలిచిన మహెూన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, పిఎస్ఎన్ రాజు, రామకృష్ణ, వల్లభనేని రమణ, శేషా చారి, దుర్గా రావు, టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ తిప్పా రెడ్డి, సెక్రెటరీ కంచ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజబాబు, కోశాధికారి మస్తాన్ బాబు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షిరిడి సాయి 16వ వార్షికోత్సవం



వైరా, మే 7 (నినాదం న్యూస్): వైరా శాస్త్రా నగర్‌లోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం షిరిడి సాయి మందిరం 16వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కార్యక్రమానికి సాయిబాబా దేవాలయం నిర్మాణ దాత బిజెపి జాతీయ నాయకుల పొంగులేటి సుధాకర్ రెడ్డి, పొంగులేటి మహేందర్ రెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలోని సాయిబాబా దేవాలయం నిర్మించి వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రధాని మోడీ సారథ్యంలో దేశం ఎంతో అభివృద్ధి చెందాలని కోరారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత దేశ సైనికులు చేస్తున్న యుద్ధం విజయవంతం కావాలని వారికి మనోధైర్యం కల్పించాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావురి వెంకటేశ్వరరావు, నిర్వాహకులు పెనుగొండ రామారావు, రంగా జనార్ధన్,పొంగులేటి మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ జెండా మోసిన కార్యకర్తకు న్యాయం చేస్తాం

- ఈ నెల 9నా జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం ప్రారంభించాలి
- అందరిని కలుపుకొని గ్రామాలలోకి వెళ్ళాలి
- మీ సమస్యలు అని అధిష్టానం ద్రుష్టికి తీసుకెళ్తా..
- రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి





**చేవెళ్ల మే 07 (నినాదం న్యూస్):** మీ సమస్యలు అని అధిష్టానం ద్రుష్టికి తీసుకెళ్ళి పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాముని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు.చేవెళ్ల మున్సిపాలిటీకేంద్రలో ఉన్న అట్లాస్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాని అసెంబ్లీ ఇంచార్జి పామేనా భీం భరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, అతిది రెడ్డి, చల్ల నర్సింహా రెడ్డి, దారసింగ్ పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ
స్థానిక సంస్థ ల ఎన్నికలు సమిపిస్తున్న తరుణంలో పార్టీ అధిష్టానం జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమాని గ్రామ గ్రామాన రిలే పాదయాత్ర చేస్తూ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించాలి న్నారు. బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ గారిని అవమానించిన తిరును, రాజ్యాంగని ఎలా తూట్లు పొడుస్తుందో వివరించాలిన్నారు. మీ నియోజకవర్గం లో ఉన్న మీ కార్యకర్తల సమస్య లను అధిష్టానం ద్రుష్టికి తీసుకెళ్లి అందరికి న్యాయం చేస్తామున్నారు. పార్టీ జెండా మోసిన అందరికి స్థానిక సంస్థ ల ఎన్నికలో న్యాయం చేస్తామున్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా సన్న బియ్యం, ఉచిత బస్సు సౌకర్యం పథకాలు ప్రభుత్వం అందిస్తుందిన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి పార్టీ అధిష్టానం కొని నిర్ణయాలు తీసుకుంటుందిన్నారు.

**కార్యకర్తల అసంతృప్తి..**

ఇందిరమ్మ కమిటీలలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలో ఉన్న వారు ఉన్నారు. నిక్కసైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అవకాశం లేదు. బి ఆర్ ఎస్ ను విడి కాంగ్రెస్ పార్టీ లో చేరిన కాలే యాదయ్య అందరిని కలుపుకొని పోవడం లేదు. పార్టీ కోసం మేము పని చేస్తే, విడి భీం భరత్ మనిషి అని ముద్ర చేసి వాళ్లకు ఇందిరమ్మ కమిటీలలో పేర్లు ఉండడకుండా చేస్తుండుఅని.పార్టీ కోసం మేము కష్టపడుతుంటే పదవులు వాళ్లకు అవమానాలు మాకా! భీం భరత్ వెంట ఉండాలా!యాదయ్య వెంట ఉండాలా! ఈ రోజు ఈ సమావేశానికి యాదయ్య ఎందుకు రాలేదుఅంటూ, మార్కెట్ కమిటీ పదవులలో, ఇందిరమ్మ కమిటీలలో మాకు చాలా అన్యాయం జరుగుతుందిని కార్యక్రమానికి వచ్చిన పెద్దలకు కార్యకర్తలు వారి బాధలను వినవించుకున్నారు. ఈ కార్యక్రమంలో చింపుల సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గౌరీ సతీష్,జనార్దన్ రెడ్డి, ఆగిరెడ్డి, దేవర వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పెంటయ్య గౌడ్,వీరేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మద్దెల శ్రీనివాస్,మానయ్య, వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్,ఉదయమోహన్ రెడ్డి, కొండల్ యాదవ్, ఉపేందర్ రెడ్డి, సుశాంత్, పెంటా రెడ్డి, ప్రసాద్,పడాల రాములు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దారుణం

- డంపింగ్ యార్డ్ కార్మికుల మృతి



**జవహర్ నగర్, మే 7 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డంపింగ్ యార్డ్ లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పవర్ ప్లాంట్ లిఫ్ట్ లో పనిచేస్తున్న కార్మికులు ఒక్కసారిగా లిఫ్టు బెల్ట్ తెగిపోవడంతో కిందపడి తీవ్ర గాయాల పాలై మృతి చెందిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం డంపింగ్ యార్డ్ పరిధిలోని పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ ప్రాంతానికి చెందిన కార్మికులు బుధవారం ఉదయం 11 గంటలకు సమయంలో డంపింగ్ యార్డ్ లో గల పవర్ ప్రాజెక్టు ఫేస్ టు చిమ్నీలో పనులు జరుగుతుండగా ప్రమాదవశాత్తు లిఫ్టు తెగి అందులో పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తుల సురేష్ సర్కార్( 21) ప్రకాష్ మండల్ (24) అమిత్రాయ్ (20) తీవ్రంగా గాయపడ్డారు. క్షత గాత్రులను హుటాహుటిన ఈసీఎల్ పరిధిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే వారు మృతి చెందినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. వీరంతా ఉత్తరప్రదేశ్ రాష్ట్రము చెందిన వారిని బంధువుల నుంచి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## కన్నులపండువగా వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, ( నినాదం న్యూస్) :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి జయంతి వేడుకలు ఆధ్యంతం కన్నులపండువగా సాగాయని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో గల శ్రీ సీతారామంజనేయ దేవాలయంలో ఆర్య వైశ్య మహాసభ, ఐవిఎఫ్, ఐక్య వేదిక, ఆర్య వైశ్య సంఘం చందానగర్ వారి ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళశ యాత్ర, కుంకుమ పూజ కార్యక్రమంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిశక్తి స్వరూపిణీ అయిన శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరీ జననం ధర్మం, అహింస, సత్యం స్త్రీ గౌరవానికి ప్రతీక అని తెలిపారు. అమ్మవారి కృపా కటాక్షలతో ప్రజలంతా సంతోషంగా, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం సభ్యులు పబ్బ మల్లేష్ గుప్త, పసుమర్తి శ్రీనివాస్ గుప్త, దారా లక్ష్మణ్ గుప్త, కే ఎస్ సంపత్ కుమార్ గుప్త, జయకృష్ణ గుప్త, నటరాజ్ గుప్తా, బడంపేట్ వెంకటేష్ గుప్త, వనమా శ్రీనివాస్ గుప్త, పబ్బ శ్రీనివాస్ గుప్త, ఐత భాస్కర్ గుప్త, చిన్నం సత్యనారాయణ గుప్త, కోటేశ్వర రావు, పృధ్వీ గుప్త, కే వి గుప్త, జయకిశోర్ గుప్త, నటరాజు గుప్త, లక్ష్మి అన్నపూర్ణ, గాయత్రీ, లలిత, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతోత్సవం



**కోడంగల్ మే 07 (నినాదం న్యూస్):** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని నగరేశ్వర స్వామి ఆలయంలో బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవాన్ని ఆర్యవైశ్యులు తమ కుల దైవ మైన మాత జయంతోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు . శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు . నగరేశ్వర దేవాలయంలో మొదటగా శివునికి రుద్రాభిషేకం నిర్వహించి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం కుంకుమార్చన, అష్టోత్తరం , అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నవితరణ గావించారు . కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటకం శివకుమార్ గుప్తా , కొత్త ఎల్లయ్య గుప్తా , ఈశ్వరయ్య గుప్తా , చితిరి నారాయణ గుప్తా , అన్నారం రామానంద్ గుప్తా , ఆకుల ప్రవీణ్ గుప్తా , అన్నారం మురళి గుప్తా , కుక్కల చందు గుప్తా , తో పాటు ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సెమినార్‌ను విజయవంతం చేయండి



- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే.రామస్వామి పిలుపు

**చేవెళ్ల మే 07 ( నినాదం న్యూస్):** కులం సామాజికం మతం వ్యక్తిగతం మతసామరస్యం పౌరుల బాధ్యత అనే అంశంపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సెమినార్ చేవెళ్ల అంబేద్కర్ నీవహిస్తున్న నేపథ్యంలోఅధిక సంఖ్యలో పాల్గొని జయప్రదంచేయండి అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా
బి కే ఎమ్ యు జిల్లా అధ్యక్షులు జే అంజయ్య ఆధ్వర్యంలో సెమినార్ కు సంబంధించిన కరపత్రాన్ని చేవెళ్ల నియోజకవర్గం కేంద్రంలో విడుదల చేశారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె రామస్వామి మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు అసమానతలు పెరిగిపోయి కులపరమైన విభజన తో పాటు మతపరమైన విభజన తీసుకువచ్చి ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే పరిస్థితి నెలకొని ఉందని దీనికి కారణం పాలక ప్రభుత్వాల రాజకీయాల మనగడం కోసమే అని ఆయన అన్నారు నేడు కులం లేకుండా మతం లేకుండా రాజకీయాలు చేయడం లేదని రాజకీయ స్వలాభం కోసం నేడు కులమత బేధాలు విభజన జరుగుతుందని ఈ విభజన కారణంగా ప్రజల్లో అనైక్యత లోపించి ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే పరిస్థితి నెలకొని ఉందని ఇలాంటి పరిస్థితిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. అది ప్రభుత్వాలు చేయాల్సిన పని అని కానీ వాళ్ళు రాజకీయాలు చేస్తున్నారు తప్ప ప్రజలకు సంబంధించిన సమస్యల మీద పనులు చేస్తలేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అందుకోసమే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఈ అవగాహన సెమినార్ నిర్వహిస్తుందని దీనికి ముఖ్య అతిథులుగా ఎస్ఎం ఖలీల్ గారు సామాజిక ఉద్యమ నాయకులు సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య గారు బి కేఎంయు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య గారు హాజరవుతున్నారు కాబట్టి ఈ సెమినార్ చాలా ముఖ్యమైనది కావున వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, సిపిఐ, ప్రజా సంఘాల కార్యకర్తలతోపాటు ప్రజల లందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కరపత్ర విడుదల కార్యక్రమంలో సిపిఐ చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల స్వరూప గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు సుధాకర్ గౌడ్ గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య గౌడ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు సుభాన్ రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పూర్తిగా అమలు కావడం లేదు : పాశం యాదగిరి




**కూకట్ పల్లి, మే 7 (నినాదం న్యూస్ ) :** తెలంగాణా భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో,తెలంగాణ కలాల గళాల వేదిక చైర్మన్ దరువు అంజన్న ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజక వర్గం చిత్తారమ్మ ఫంక్షన్ హాల్ లో భారత రాజ్యాంగము ఆవశ్యకత పై వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు,పాత్రికేయులు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ, రాజ్యాంగం ఆవశ్యకత అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహిస్తున్న కవి, గాయకులు దరువు అంజన్న ను అభినందిస్తూ,డాక్టర్ బిఅర్ అంబేద్కర్ భారత ప్రజల అభ్యున్నతికై రచించిన రాజ్యాంగం వల్ల భావ ప్రకటన స్వేచ్ఛ మనకు లభించినాకానీ ప్రస్తుతం దేశంలో పూర్తి స్థాయిలో రాజ్యాంగం అమలు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలు జరిగితే సమానత్వం, సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉండేవారని తెలిపారు. ప్రజలు కులాలు, మతాలు అంటూ విద్వేషాలతో జీవిస్తున్నారని ఇన్నేళ్ల స్వతంత్ర భారతంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ రాజ్యాంగం అమలుకు పూర్తి స్థాయిలో కృషి చేయడం లేదని వాపోయారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస్ రావు, బత్తుల సిద్దేశ్వర్ పటేల్, ఆస్కాని మారుతి సాగర్, సుప్రజ హాస్పిటల్ డైరెక్టర్ విజయ్, వి సి కె రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్, అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, టీ పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, గడ్డమీది బాల్ రాజ్, సి పి ఎం నాయకుడు ఉమా మహేష్, జర్నలిస్ట్ సుగ్రీవుడు, చిరుమర్తి రాజు, బైరాగి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ అభినందనీయం

- మధుసూదన్ యాదవ్



**కొడంగల్, మే 07 (నినాదం న్యూస్):** ఆపరేషన్ సిందూర్ పైన కొడంగల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్ యాదవ్ స్పందించారు.పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించిన భారత ఆర్మీకి సెల్యూట్ చెప్పారు.ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచిపెట్టే శక్తి ఆర్మీ కి ఉందన్నారు.ఉగ్రవాదుల అంతానికి భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. దేశసమగ్రతను, సుస్థిరతను దెబ్బతీసేందుకు ఎలాంటి శక్తులు ప్రయత్నించినా ధీటుగా ఎదుర్కొంటామనుటకు నిదర్శనం గా అభివర్ణించారు.

## ప్రభుత్వ పథకాలను పేదలకు పారదర్శకంగా అందిస్తాం

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**దమ్మపేట, మే 7(నినాదం న్యూస్):** చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో పేద ప్రజలకు ఆవాసం కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు మంజూరైనా ఇళ్లకు అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ పథకాల అమలులో ఎటువంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా పారదర్శకత పాటిస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తామన్నారు. పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూడటం తన ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ కుమార్, హౌసింగ్ జేఈ జి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన వేడుకలు



**చింతపల్లి, మే 7 (నినాదం న్యూస్):** మండలంలోని కుర్మపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో బుధవారం ఆరాధన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి హెూమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారిని నూతన వస్త్రాలతో, పూల మాలలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమనంతరం స్వామివారిని ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముంజంపల్లి విద్యాధర్ చారి, అధ్యక్షుడు ఆందోజు వీరాచారి, ఉపాధ్యక్షుడు నల్ల గిన్నెల మల్లయ్య చారి, సహాయ కార్యదర్శి కొల్లోజు వెంకటాచారి, ప్రచార కార్యదర్శులు దార్ల జంగయ్య చారి , ఆదిమూలం మహేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు తోట వినయ్, నారోజు సాయికుమార్, మద్దికేరి శివ, తోట నాగరాజు, దార్ల మురళి, పోలోజు మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకానికి నిరుపేదలను ఎంపిక చేయాలి


- ఎంపిక ప్రక్రియలో నిబంధనలు పాటించాలి
- రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్
- హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లతో సమీక్ష



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన నిరుపేదలను ఎంపిక చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్ అన్నారు. హనుమకొండ కుడా కార్యాలయంలో బుధవారం హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల వెరిఫికేషన్ ప్రక్రియ పై వెరిఫికేషన్ అధికారులతో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వి. పి. గౌతమ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలోని గ్రామాల, గ్రేటర్ వరంగల్ నగరంలోని వార్డుల వారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పాటిస్తున్న వేరిఫికేషన్ ప్రక్రియ, అర్హులు, అనర్హుల జాబితాను ఎలా గుర్తిస్తున్నారు, ఇండ్ల నిర్మాణం ఎలా జరుగుతుంది, ఏవైనా సమస్యలు ఎదురవు తున్నాయి, తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి.గౌతమ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఉన్న డేటా తో వెరిఫికేషన్ క్షేత్ర స్థాయిలో సరిచూసుకున్న తరువాతనే నియోజక వర్గ నోడల్ అధికారి ద్వారా జాబితాను కలెక్టర్ లాగిన్ కు పంపాలన్నారు. పైలట్ గ్రామాలలో ఇప్పటి వరకు ఇండ్లు ప్రారంభం కాని వారి స్థానంలో ఇతర గ్రామానికి చెందిన వారిని ఎంపిక చేస్తామన్నారు. వర్ధన్నపేట పరిధిలో పలు ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తున్నట్లు వెరిఫికేషన్ అధికారి చెప్పడంతో హౌసింగ్ ఎండీ గౌతమ్ అభినందనలు తెలిపారు. లబ్ధిదారు వేగంగా ఇల్లు నిర్మాణంలో స్లాబ్ పూర్తి చేసుకోవడం నిజంగా అభినందనీయ మన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలను ప్రాతిపదికగా తీసుకోవాలని వెరిఫికేషన్ అధికా రులకు సూచించారు. లబ్ధిదారుడు సరసమైన ధరలో దశలవారీగా ఇండ్ల నిర్మాణం చేసుకునేలా ప్రతి దశలో అధికా రులు తప్పనిసరిగా పర్యవేక్షిం చాలని అన్నారు. ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన నియమించబడిన ఏఈ లను ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించాలని, ఆ తదుపరి త్వరలో నగరంలో చేపట్టే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల జాబితా వెరిఫికేషన్ లో అర్హులు, అనర్హుల జాబితాను సరిచూసుకోవాలన్నారు. వరంగల్ జిల్లాతో పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పలు వార్డుల్లో జాబితా వెరిఫికేషన్ ఎలా జరుగుతుందనే వివరాలను వార్డు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్డులలో అనర్హుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లయితే ఇందిరమ్మ కమిటీ దృష్టికి తీసుకెళ్లి, ఆ తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని పలు వార్డుల్లో జాబితా వెరిఫికేషన్ ఎలా జరుగుతుందనే వివరాలను వార్డు అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న దృష్ట్యా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ సామగ్రి ఖర్చులు భారం కాకుండా ఉండేందుకు మాట్లాడనున్నట్లు తెలిపారు. కార్మిక శాఖ అధికారులు, మండలాల తాపీ మేస్త్రి సంఘాలతో త్వరలో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు గ్రేటర్ వరంగల్ పరిధిలోని సోమిడి, వడ్డేపల్లి, దేశాయిపేటలి ప్రాంతాల్లో వేరిఫికేషన్ అధికారులు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎండి విపి గౌతమ్ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పారదర్శక నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇందిరమ్మ ఇండ్ల చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్, జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, రవీందర్ నాయక్, నియోజకవర్గ నోడల్ అధికారులు, వెరిఫికేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగల హల్చల్

- వ్యవసాయ మోటార్ల వైర్లు ఎత్తుకెళ్లిన దొంగలు



**చౌటుప్పల్, మే 7( నినాదం న్యూస్) :** చౌటుప్పల్ మండలం ఎస్. లింగోటం గ్రామంలో దొంగలు హల్చల్ చేసారు.రైతులు వ్యవసాయ బావుల వద్ద అమర్చిన మోటార్ల వైర్ల ను దొంగి లించారు. సుమారు 40నుంచి 50వరకు మోటార్ల వైర్లు దొంగలించినట్లు తెలుస్తుంది. కాగా, గతంలో కూడా ఇలా మోటార్ల వైర్లు దొంగతనానికి గురయ్యాయి.ఈ మేరకు బాధిత రైతులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. దొంగలను పట్టుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోండి

- పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వరప్రసాదరావు

**వనపర్తి ప్రతినిధి, మే7 (నినాదం న్యూస్) :** వేసవి శిక్షణ శిబిరాన్ని వినియో గించుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు ఎస్. వరప్రసాదరావు కోరారు. పెద్దమందడి మండలం మద్దిగట్ల, మోజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభించామని తెలిపారు. ఇందులో భాగంగా 15 రోజులపాటు ఈ శిక్షణ శిబిరం జరుగుతుందని, విద్యార్థులకు యోగ, మెడిటేషన్, బ్రీతింగ్, ఎక్సర్సైజ్, గణితంలో మెలుకువలు, సైన్స్ లో చిన్న చిన్న ప్రయోగాలు, జానపద, భరతనాట్యం, కరాటే, హాకీ, ఫుట్బాల్, క్రికెట్ తదితర ఆటల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఇందుకు గాను వాలెంటీర్లను ఏర్పాటు చేసుకొని గ్రామంలో ఉండే విద్యార్థు లందరికీ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, శిక్షకులు రాధా,నందిని, పావని తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే

- కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి




**కోదాడ (రూరల్),మే 7(నినాదం న్యూస్) :** గ్రామీణ ప్రాంతాలలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడమే పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం ఉద్దేశమని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. కోదాడ మండలం గుడిబండ గ్రామంలో సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు బుధవారం పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఎస్పి మాట్లాడుతూ....క్రింది స్థాయి నుండి ఎదిగి ఉన్నత స్థాయికి చేరిన వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. జీవితంలో తప్పటడుగు వేస్తే మళ్ళీ సరిదిద్దుకోవటం చాలా కష్టం అవుతుందనీ, సమయం వృధా అవుతుంది అన్నారు. చదువు విలువను గుర్తించాలి, ప్రతి ఒక్కరూ లక్ష్యంతో పెట్టుకుని చదువుకోవాలన్నారు. తప్పులు, నేరాలకు పాల్పడితే చట్టంలో ఎలాంటి శిక్షలు ఉన్నాయి అనేది చట్టం రూపొందించారు అని తెలిపారు. చట్టానికి లోబడి నడుచుకోకపోతే, క్షణికావేశంలో తప్పులు, నేరాలు చేస్తే జీవితకాలం జైలు శిక్షలు అనుభవించాల్సి వస్తుంది అన్నారు. తగాదాల గొడవలు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించుకోవాలి అన్నారు.. అత్యాశకు పోయి సైబర్ మోసగాళ్ళకు చిక్కితే ఆర్థికంగా లూటీ చేస్తారు, తక్కువ వడ్డీకి లోన్ వచ్చినది ప్రాసెసింగ్ ఫీజు కట్టాలి అంటే నమ్మి డబ్బులు చెల్లించవద్దు, మీరు డ్రగ్స్ కేసులో, ఇతర డిజిటల్ కేసులో చిక్కుకున్నారు అని సిపిఐ సిఐడి పోలీస్ అధికారులం మాట్లాడుతున్నాను మిమ్ములను అరెస్టు చేస్తాము అని బయపెడతారు, కేసు నుండి తప్పిస్తం డబ్బులు కట్టాలి అంటారు భయపడి డబ్బులు కట్టవద్దు డిజిటల్ అరెస్టు అనేది అబద్ధం అన్నారు. ఎన్నికల సమయంలో తారతమ్యాలను, గొడవలకు పోయి ఇబ్బందులు పడవద్దు అని సూచించారు. అజాగ్రత్తగా మద్యం మత్తులో, అధిక వేగం తో, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాల జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. అలవాటుగా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయి, బైండోవర్ చేస్తాము, షీట్ నమోదు చేస్తాము అన్నారు. సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం వారు పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి , కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, విలేజ్ పోలీస్ ఆఫీసర్ . నిరంజన్ గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా



**చింతపల్లి, మే7 (నినాదం న్యూస్) :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షు డు ఎల్లంకి అశోక్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించా రు.ఈ సందర్బంగా ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి మంజూరైన 45 ఇండ్లకు గాను స్థానిక ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శిలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి అనర్హులను అర్హులుగా చేర్చారని ఆరోపించారు. ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో సుమారు 25మంది వరకు అనర్హులు ఉన్నారని ఆయన తెలిపారు. గ్రామంలో ప్రతి ఇంటిని పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉండగా అధికార పార్టీ నాయ కులకు అధికారులు వత్తాసు పలికి వారికి సానుకూలంగా ఉన్న వారిని లబ్ధిదారులుగా చేర్చారని ఆయన ఆరోపించారు. గ్రామంలో అర్హులకు కాకుండా అనర్హులను జాబితాలో చేర్చడంతో ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలు నష్టపోవా ల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.. ఇట్టి విషయం పై ఎంపీడీఓ ను వివరణ కోరగా నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నదని పేర్కొన్నారు. ఇప్పటి కైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లంకి చంద్రశేఖర్, వంద నపు ఆంజనేయులు, నల్ల శంకర్, ఎండి ఖాలేద్, ఎర్ర వెంకట య్య, మాసని పెద్దయ్య, ఉప్పల యాదయ్య, అజార్, ఫయాజ్, ధనరాజ్, సిద్ధ శ్యామ్, ఊరే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



**చింతపల్లి, మే 7 (నినాదం న్యూస్) :** మండలంలోని తీదేడు గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగుపై ఆ గ్రామ రైతులకు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్,నల్గొండ వారి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ ప్రాముఖ్యత, సాగు విధానం, భవిష్యత్ అవకాశాల పట్ల వివరంగా చర్చించారు. అనంతరం జిల్లా మేనేజర్ డాక్టర్. కె. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ అయిల్ ఫామ్ ఒక భవిష్యత్ పంటని, ప్రతి రైతు కేవలం ఒక ఫామ్ ఆయిల్ మీదనే ఒక ఎకరానికి ఒక లక్షా ఇరువై ఐదు వేల నికర ఆదాయం పొందవచ్చని తెలిపారు. అంతేకాకుండా, అంతర పంటలు వేసినట్లయితే, అదనంగా మరో నలభై నుంచి యాభై వేల రూపాయల వరకు ఆదాయం పొందవచ్చని సూచించారు. దేశంలో ప్రస్తుతం 10 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతోందని, ఇందులో 6.5 లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్లో ఉండగా, 2.00 లక్షల ఎకరాలు తెలంగాణలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రోత్సాహకాలను అందిస్తోందనిఆయన తెలిపారు. బిందు సేద్యం పై ఎస్సీ, ఎస్టీల రైతులకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఓసీలకు సంబంధించి 5 ఎకరాల లోపు ఉంటే 90 శాతం, 5 ఎకరాలకు ఎక్కువ ఉంటే 80 శాతం రాయితి ని కల్పిస్తుందని ఆయన వివరించారు. వీటితో పాటు మొక్కల కొనుగోలుపై కూడా ప్రభుత్వం సబ్సిడీ నీ అందజేస్తుందని, ఒక్క మొక్కకు రైతు 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం ప్రతి ఎకరానికి ?. 4200 నిర్వహణ ఖర్చును కూడా అందిస్తోందని అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఏరియా ఆఫీసర్ బొల్లంపల్లి శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ పేర్ల కృష్ణ, ఆయిల్ పామ్ ఉత్పత్తి సాంకేతికతను రైతులకు వివరించారు. మొక్కల నమోదు, సాగు విధానం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతులు మీనా రావు, శ్రీనివాస్ యాదవ్, పర్వతాలు, సత్తయ్య, రాకేష్, ఏసు, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సమస్యల పరిష్కారమే సీపీఐ ఎజెండా

- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు



**కోదాడ (అనంతగిరి) మే7 (నినాదం న్యూస్):** పేద ప్రజల సమస్యల పరిష్కారమే సిపిఐ ఎజెండా అని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ అనంతగిరి 03 వ మండల మహాసభ అనంతగిరి మండల కేంద్రంలో దేగ వీరన్న భానోత్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ... కమ్యూనిస్టుల పోరాట ఫలితమే పాలకులు సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని అన్నారు. ఎన్నికల సందర్భంగా కమ్యూని స్టు ఎజెండాను అమలు చేస్తామని ఎన్నికల తర్వాత వాటిని మరిచిపోయి దేశ సంపద మొత్తం కార్పొ రేట్ వర్గాల పెత్తందారులకు దోచిపెడుతూ పేదవారిని విస్మరిస్తు న్నారని, యువతకు కేంద్ర బడ్జెట్లో నిధులను కేటా యించ కుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా చోద్యం చూస్తున్నయని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ రంగానికి కార్మిక రంగానికి బడ్జెట్లో నిధులను తగ్గించడం వలన దేశం ఏ రకంగా అభివృద్ధి చెందుతుందో పాలకులు ఆత్మ విమర్శ చేసుకో వాలని హితవు పలికారు. ఈ సంవత్సరం మొత్తం కూడా మహా సభల సంవత్సరం అని పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ వెళ్ళి ఉత్సవాలతో ముందుకు పోతూ అన్ని స్థాయిలలో మహాసభలను జయ ప్రదం చేసుకొని గత మహాసభల నుండి నేటి మహాసభల వరకు పార్టీ సాధించిన విజయాలు వైఫల్యాలు చర్చించుకుంటా మన్నారు. నూతన నాయకత్వాన్ని ఎన్నుకొని భవిష్యత్తు కార్యక్రమాలను రూపొందించు కొని ప్రజల పక్షాన నిలబడి బలమైన పోరాటాలకు రూపకల్పన చేసుకుని ఉద్యమాలు నిర్మిస్తామని అన్నారు.100 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొనగా15 నూతన మండల కౌన్సిల్ కమిటీని ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, వీరబాబు నూకల శ్రీను వాకపు పుల్లారెడ్డి, బానోతు కోటేశ్వరరావు, నీరసాని రవి, అనంతగిరి ,మొగలాయి కోట, శాంతినగర్, బొజ్జగూడెం తండా, లక్కవరం, గ్రామాల పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- అంగిరేకుల నాగభూషణం



**చింతపల్లి, మే 7 (నినాదం న్యూస్) :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను తమ ప్రభుత్వం అందిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఇండ్లు నిర్మించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కూడా పూర్తికానప్పటికీ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండల కేంద్రానికి 50 ఇండ్లకు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దశలవారీగా ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించడమే ధ్యేయంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో మాత్రమే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్న విషయాన్ని గుర్తించాలని ఆయన కోరారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, జీరో విద్యుత్ బిల్లులు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, 2 లక్షల రూపాయల మేర రుణమాఫీ, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, తదితర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. గత పది ఏండ్ల కాలంలో రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు. పది సంవత్సరాల పరిపాలన కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా పంపిణీ చేయలేదన్న విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుంచుకుంటే మంచిదని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం అర్హులైన వారికే ఇండ్లను మంజూరు చేసిందని, మిగిలిన వారికి దశలవారీగా ఇండ్ల మంజూరు జరుగుతుందని ఆయన తెలిపారు. గతంలో ఎందుకు ఇవ్వలేకపోయామని బి ఆర్ ఎస్. నాయకులు తమ మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే బాగుంటుందని ఆయన ఎద్దేవా చేశారు. పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాన్ని పరిపాలించి, రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రశ్నించే నైతిక హక్కు లేదన్న విషయాన్ని గుర్తించడం మంచిదని ఆయన సూచించారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో, స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందగలదని ఆయన ధీమా వ్యక్తం చేశారు

## మానవత్వం చాటుకుంటున్న మెకానిక్ శ్రీను

- మృతుడి కుటుంబానికి భరోసా.. ఆర్థిక సాయం




**వనపర్తి ప్రతినిధి, మే7 (నినాదం న్యూస్) :** వనపర్తి పట్టణంలోని 22వ వార్డులో పేదలు ఎవరు చనిపోయిన తన చేతనైన సాయం చేసి మానవత్వాన్ని చాటుకుంటున్న మెకానిక్ శ్రీను. ఈ వార్డులోని గణేష్ నగర్ లో గుంటి లలిత భర్త (గంగారం శ్రీను) గుంటి శ్రీనివాస్ మేస్త్రి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మెకానిక్ శ్రీను బుధవారం ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి తన వంతు సాయంగా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వాజీద్ అలీఖాన్, మురళి, రాజు, రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుక



**నేరేడుచర్ల మే07(నినాదం న్యూస్) :** నేరేడుచర్ల వాసవి వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో బుధవారం వాసవి మాత జయంతిని స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.వాసవి మాతకు ప్రత్యేక అభిషేకాలు,కుంకుమ పూజ,గోపూజ నిర్వహించి తీర్థప్రసాద వితరణ చేశారు.అనంతరం ప్రధాన కూడలి వద్ద చలివేంద్రం లో తవిడిశెట్టి రామ నరసయ్య అయిత ముత్తయ్యల జ్ఞాపకార్థం అయిత శంభులింగం ఉదయలక్ష్మి కృష్ణ సుమంతు ముక్క ప్రదీప్ జ్యోతిర్మయిలు పులిహోర,మంచినీరు,మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి,డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణ కుమారి,జిల్లా ఆరోగ్య శిబిరాల ఇన్ చార్జి రాచకొండ శ్రీనివాసరావు, పండుగలు సాంప్రదాయాల జిల్లా ఇన్ చార్జి వీరవల్లి శ్రీలత,జిల్లా వాసవి మాత పారాయణం ఇన్ చార్జి కందిబండ వాసంతి,డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్షణ్,జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు,వాసవి క్లబ్ అధ్యక్షులు అయిత కృష్ణ సుమంత్,ప్రధాన కార్యదర్శి గరిణె వాసు,ట్రెజరర్ చెరుకు రాము,వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి,ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత,ట్రెజరర్ రేపాల ఊర్మిళ,కందిబండ నర్మద,దేవరశెట్టి జ్యోతి,తడకమల్ల స్వామి,మాశెట్టి సైదయ్య,పోలిశెట్టి వెంకటేశ్వర్లు,ఊటుకూరి నటరాజ్, కట్టమూరి మధు,పాల్వాయి గోపాలకృష్ణ,అనంతల సత్యనారాయణ, కందిబండ హరి,పైడిమర్రి వాసు,చందా కిషన్,కృపాకర్,కూల్ డ్రింక్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఏమ్మెల్యే మాట్లాడిన అసత్యపు ఆరోపణ మాటలను ఖండించిన సింగిల్ విండో చైర్మన్



**మల్హార్ మే 07 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం కేంద్ర పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్ రావు పల్లి బొడ్రాయి వద్ద ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ మలహర్రావు అలాగే సింగిల్ విండో చైర్మన్ ఇప్ప మొండయ్య యువజన కాంగ్రెస్ నాయకులు మండల రాహుల్ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గడ్డం క్రాంతి గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకట స్వామి మాట్లాడుతూ నిన్న మంథని నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జి పుట్ట మధుకర్ మాట్లాడిన అసత్యపు ఆరోపణ మాటలను కాంగ్రెస్ పార్టీ పరంగా తీవ్రంగా ఖండిస్తూ వారు చేసినటువంటి అసత్యపు మాటలను వెనక్కి తీసుకొని ఈ యొక్క గ్రామ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలి కాంగ్రెస్ పార్టీకి కూడా క్షమాపణ చెప్పాలని వారిని డిమాండ్ చేస్తున్నాం ఈ ప్రాంత ప్రజానీకానికి అనునిత్యం పనిచేసుకుంటూ అప్పుల కుప్పలో ఉన్నటువంటి రాష్ట్రాన్ని చక్కదిద్దుతూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఈ ప్రాంతం నుండి గెలిచినటువంటి మంథని నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీధర్ బాబు మంచి పనులను ఓర్వకుండా అక్కడక్కడ నలుగురిని పోగుచేసుకొని గ్రామాలలో తప్పు తడకలుగా మాట్లాడుతూ ఇష్టారాజ్యంగా వ్యవరిస్తూస్తున్నటు వంటి తీరును మేము ఖండిస్తున్నాం! ఇలాంటి మళ్లీ పునవృతం కాకుండా తప్పుడు విధానాలను ప్రజలకు నేర్పకుండా ఒక మంచి సమిష్టిగా పాలన అందిస్తున్నటు వంటి మా నాయకుల పైన తప్పుడు మాటలు మాట్లాడితే ఇకపైన ఊరుకునేది లేదు ఖబర్దార్ అని చెబుతూ "ఆయన మాట్లాడిన ప్రతి మాటకు జవాబుదారితనంగా ఈ గ్రామాలలో ప్రతి వ్యక్తికి గవర్నమెంట్ నుండి వచ్చిన పథకాలకు సంబంధించి అర్హులైన ప్రతి వ్యక్తికి ఈరోజు 200 యూనిట్ల ఫ్రి కరంటే కావచ్చు సన్నబియ్యం మే కావచ్చు రుణమాఫీ కావచ్చు మహిళా సంఘాలకు రుణమాఫీ గాని ఎలా తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ శ్రీధర్ బాబు గారిది అనే విషయాన్ని మేము పూర్తిగా ప్రజల ముందు పెడుతున్నాము ఇలాంటివి ఓర్వకుండా వారు ఏదో రోడ్డు చేసిన మని వచ్చి రాని మాటలు చెప్పి అడ్డగోలుగా తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ ఊరేగుతున్న నాయకులకు మేం సవాలుగా చెబుతున్నాం పది సంవత్సరాలు పరిపాలనలో ఉండి తీసుకురానటువంటి పనిని మా నాయకులు తీసుకువచ్చి దానికి సంబంధించిన నాలుగు కోట్ల చిల్లర డబ్బులు ఏవైతే ఉన్నాయో వాటన్నిటిని కూడా ఫారెస్ట్ వారికి కట్టించి మెప్పించి ఒక చట్టబద్ధమైన రీతిలో పనిచేసుకుంటూ వెళ్తా ఉంటే ఇలా చేసేవారిని ఏం చేస్తలేరు అనుకుంటూ తప్పుడు మాటలు మాట్లాడుతున్నటువంటి నాయకులకు ప్రజలే మొన్నటి ఎలక్షన్స్ బుద్ధి చెప్పారు మళ్లీ బుద్ధి చెబుతారు మీకు అని మేము తెలియజేస్తూ 'ఇలాంటి మళ్లీ మళ్లీ జరగకుండా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం మా నాయకులను గాని మా పార్టీని గాని ఏమైనా అంటే మాత్రం ఊరుకునేది లేదు అని టిఆర్ఎస్ నాయకులకు హెచ్చరించడం జరుగుతుంది ! ఈ కార్యక్రమంలో గడ్డం వేణు , బండారి నర్సింగరావు ,పోలం రవి గాజ తిరుపతి జోడు సదయ్య పొలం మల్లయ్య కుమార్ ఉరుకొండ శేఖర్ మల్లయ్య సాయి కుమారస్వామి ప్రశాంత్ శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతికి ఆలయం ముస్తాబు



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు కేశవాపూర్ లో గల భక్తాంజనేయ స్వామి ఆలయానికి రంగులు వేసి హనుమాన్ జయంతి కి సర్వం సిద్ధం చేసినట్లు కాంగ్రెస్ నాయకుడు పాతకాల ప్రవీణ్ తెలిపారు. రాబోయే హనుమాన్ జయంతి నీ పురస్కరించుకొని కేశవాపురం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని శుభ్రపరచి చందనంతో ఆలయానికి రంగులు వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. హనుమాన్ మాల వేసుకున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయాన్ని ముస్తాబు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని భక్తులు గ్రామస్తులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు అధ్యక్షుడు సురేష్ నాయకులు రమేష్ రాకేష్ రాజకుమార్ సంతోష్ నవీన్ సునీల్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన దినోత్సవం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన విశ్వబ్రాహ్మణులు**

**-త్వరలోనే వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన**



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన గురుపూజ మహోత్సవాన్ని విశ్వబ్రాహ్మణులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణులు వీరబ్రహ్మేంద్ర స్వామి 332 వ ఆరాధన మహోత్సవం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల సమీపంలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ పూజారి బెజ్జంకి కరుణాకర శాస్త్రి ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజారి బెజ్జంకి కరుణాకర్ శాస్త్రి మాట్లాడుతూ దేవాలయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని అతి తొందరలోనే విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చేపడతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతేకాకుండా బుధవారం సాయంత్రం పట్టణంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ఈ శోభాయాత్రకు జమ్మికుంట మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణులందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శిశుగృహ ఆడ శిశువు దత్తత

**-సిసిఐ నుండి బాలుని దత్తత**

**-కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):**
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 5 నెలల ఆడ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా హైదరాబాద్ పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్లో పెరుగుతున్న 13 సంవత్సరాల బాబును కరీంనగర్ కు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. రక్త సంబంధీకుల నుండి కూడా చట్టబద్ధమైన దత్తత తప్పనిసరి అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్విని, సీసీఐ నిర్వాహకురాలు సిరిల్, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## పిడి లక్ష్మీరాజంను
## సన్మానించిన విశ్రాంత అధ్యాపకులు

**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):**



ప్రపంచ అథ్లెటిక్స్ దినం సందర్భంగా కరీంనగర్ శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ కళాశాల విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ కె లక్ష్మీరాజంను అదే కళాశాల విశ్రాంత ఆచార్యులు ఘనంగా సన్మానించి, నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితంలో ఆయన క్రీడాకారులను తయారు చేయడంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. లక్ష్మీరాజం నేతృత్వంలో వేల మంది కళాశాల యువత వివిధ క్రీడల్లో మెలకువలు పొంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించారని, వారందరికీ వివిధ ప్రభుత్వ శాఖల్లో క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు.విశ్రాంత ప్రిన్సిపల్స్ డా కె మురళి, డా బుర్ర మధుసూదన్ రెడ్డి, సీనియర్ విశ్రాంత అధ్యాపకులు ఏ ఆనందరావు, బండి చంద్రశేఖర్లతో పాటు విశ్రాంత ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె లక్ష్మీరాజం మాట్లాడుతూ, తన విధులను తాను నిర్వహించానని, ఈ సన్మానం ఏర్పాటు చేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## అపర భద్రాద్రిలో బిజెపి నేతల ప్రత్యేక పూజలు

**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**



కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన పాక్ ఉగ్రవాద దాడులతో అమాయక భారత ప్రజలను చంపిన పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను మంగళవారం రాత్రి ఆపరేషన్ సింధూర్ పేరుతో ధ్వంసం చేసిన భారతదేశ ఆర్మీ సైన్యానికి, దేశ ప్రజలకు ఏలాంటి నష్టం వాటిల్లకుండా ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత మోడీ పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను గుర్తించి వాటిని నిర్మూలించడానికి భారత త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు, నిన్న రాత్రి ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ లోని 9 ఉగ్రవాద సంస్థల కార్యాలయాలను నేలమట్టం చేశారని, ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా అన్ని అస్త్రాలు ప్రయోగిస్తూ పాకిస్థాన్ దేశాన్ని అష్ట దిగ్బంధం చేశారని ఇప్పటికైనా పాక్ తన తీరు మార్చుకొని ఉగ్రవాద సంస్థలను నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు యూత్ కాంగ్రెస్ నాయకుల సన్మానం

- **మున్సిపల్ కమిషనర్ కు యూత్ కాంగ్రెస్ నాయకుల సన్మానం**



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తి పన్నుల వసూళ్లలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుకు గాను అందుకు కృషి చేసిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్ ను యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పింగళి చైతన్య రమేష్, దొడ్డి సంధ్య నవీన్ లు బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పింగిలి చైతన్య రమేష్ మాట్లాడుతూ ఆస్తి పన్నుల వసూళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుగాను తెలంగాణ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి మూడు కోట్ల నిధులను జమ్మికుంట మున్సిపాలిటీకి మంజూరు చేసినందుకు జమ్మికుంట ప్రాంతానికి చెందిన యువతి యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో నిరుద్యోగులకు జమ్మికుంట గ్రంథాలయంలో సరైన వసతులు లేక కరీంనగర్ హన్మకొండ వరంగల్ హైదరాబాద్ వెళ్లి చదువుకోవాల్సి వస్తుందనీ అన్నారు. దీనివల్ల నిరుద్యోగుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడడమే కాకుండా చదివించే స్తోమత లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నామనే మానసిక ఇబ్బంది నుండి తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని కలిగిస్తున్నామని ఆవేదనను దృష్టిలో ఉంచుకొని కుంగిపోతున్నారనీ తెలిపారు. నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చగల మన జమ్మికుంట గ్రంథాలయంలో 15 లక్షల విలువ గల పుస్తకాలతో పాటు త్రాగునీటి వసతి కుర్చీలు బాత్రూంలు సమకూర్చాలని అలాగే జమ్మికుంట పట్టణ జనాభా పెరుగుదల దృష్ట్యా మంచినీటి ఎద్దడి ఒక లక్ష యాభై వేల లీటర్ల సౌకర్యం గల మంచినీళ్ల ట్యాంకును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మహమ్మద్ సజ్జత్ అలీ, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గోస్కుల నాగమణి, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శులు గొడుగు మానస, రోమాల రాజకుమార్, పాతకాల రమేష్,మండల అధ్యక్షుడు బొడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, మహేష్, కార్యదర్శులు రవి, అజయ్, 15వ వార్డు అధ్యక్షులు మైస సురేష్, 22వ వార్డ్ అధ్యక్షులు మలుగూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌తో దీటుగా బదులిచ్చిన ఇండియన్ ఆర్మీ

- **ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణం**
- **బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**



**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):**
పహల్గాం లో ఉగ్రవాదులు చేసిన దాడితో భారతీయుల రక్తం మరిగిందని , భారతీయ మహిళల నుదుట సింధూరాన్ని తొలగించిన ఉగ్రవాదులకు "ఆపరేషన్ సింధూర్ తో ఇండియన్ ఆర్మీ దీటుగా బదులిచ్చిందని , ఉగ్రముకల పీచమని చేల భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడాన్ని స్వాగతిస్తు న్నామని , ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని , ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరిట భారత్ ఆర్మీ చేపట్టిన మెరుపు దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు , ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి జరిగిన 15 రోజుల తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుందన్నారు. అర్ధరాత్రి 1.28 భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఆపరేషన్ పాకిస్తాన్ , 0 ఆక్రమిత జమ్మూ కాశ్మీర్లోని 9 ఉగ్రవాద స్థావరాల ధ్వంసమే జరిగిందని తెలిపారు. బవహవల్ పూర్ లోని మసూద్ అజర్ స్థావరం సహా 9 ఉగ్రవాదుల స్థావరాలపై భారత దళాలు క్షిపని దాడులు చేశాయని , ఈ దాడిలో లష్కరే తోయిబా, జై ఏ మహమ్మద్ , హిజ్ బుల్ ముజాహిద్దీన్ వంటి భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థల స్థావరాలన్నీ ధ్వంసం అయ్యాయని , 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. విజయవంతంగా సాగిన ఆపరేషన్ సింధ్ తో దేశ సత్తా ఏంటో ముష్కరులకు, పాకిస్తాన్ కు, ప్రపంచానికి తెలిసి వచ్చింద న్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా ఉగ్ర సంస్థల ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ముష్కరులకు , ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు గుణపాఠం లాంటిదని తెలిపారు. మోడీ ప్రభుత్వం , త్రివిధ దళాలు తీసుకున్న చర్యతో యావత్ దేశం, ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు మద్దతుగా నిలిచాయని తెలిపారు. ఆపరేషన్ సింధ్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందన్నారు. దేశ సత్తా చాటి చెప్పిన త్రివిధ దళాలకు , ప్రధానమంత్రి మోదీ నాయకత్వానికి బిజెపి జిల్లా శాఖ పక్షాన సెల్యూట్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ కటక%శీ% లోకేష్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, బిజెపి నార్త్ జోన్ ప్రెసిడెంట్ పాదం శివరాజ్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ అవదుర్తి శ్రీనివాస్, చిట్టిబాబు, మాసం గణేష్, రాము బత్తిని మహేష్ గౌడ్, పైడి ప్రసాద్ , ఆవునూరు భరత్, కొలిపాక అరవింద్, గడ్డం సందీప్,నిఖిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పట్ల సీఎం వ్యాఖ్యలు సముచితం కాదు



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
ఉద్యోగుల వల్లనే రాష్ట్రం అప్పులపాలవుతందనే విధంగా , ఉద్యోగస్తులు ఏవేవో గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నారనే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడడం శోచనీయమని కరీంనగర్ జిల్లా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆవాల నరహరి ప్రధాన కార్యదర్శి రాంమోహన్‌లు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఉద్యోగులుగా కొత్త కొత్త కోరికలు ఏమీ కోరడం లేదని ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన పెండింగ్ డీఏలను రెండు సంవత్సరాలుగా రావాల్సిన పీఆర్సీ లను మాత్రమే అడుగుతున్నామని , అలాగే మేము దాచుకున్న జీపీఎఫ్ , జీఎల్ఐసీ డబ్బులను సంవత్సరాలుగా పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే ఇవ్వమని అడుగుతున్నామని అన్నారు. ఇవి కూడా ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచిందనే విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఒక్కమాట ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరొక మాట మాట్లాడడం సముచితం కాదని అన్నారు . ప్రజల్లో ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ద్వేషాన్ని రగిల్చి , ప్రజలకు ఉద్యోగులకు మధ్య విభేదాలు సృష్టించే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. ఉద్యోగ , ఉపాధ్యాయులవల్ల రాష్ట్రం ఎప్పుడూ అప్పుల పాలు కాదని , దివాలా తీయదని పాలకుల అనాలోచిత నిర్ణయాల వలన , అసమంజస పథకాల వల్ల మాత్రమే అప్పులపాలవతుందనే విషయాన్ని గమనించాలని అన్నారు. ప్రజలకు మేలు కలిగే ఎలాంటి పథకాలకైనా ఉద్యోగులు వ్యతిరేకం కాదని కానీ అవి న్యాయబద్ధంగా సరైన , అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే అందేలా ప్రభుత్వం చూడాలని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల అనుచితంగా మాట్లాడిన మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న డీఏ బకాయిలు, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు , రిటైర్మెంట్ ఐన ఉద్యోగులకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ , జీపీఎస్ పార్టు ఫైనల్ బిల్లులు వెంటనే మంజూరు చేసి పీఆర్సీ నివేదికను తెప్పించుకుని అమలు చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవన్నారు.

## ప్రతీకారం ఎలా ఉంటుందో చూపించిన భారత సైన్యం



**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):**
కాశ్మీర్ లోని పహల్గామ్ లో హిందువుల పై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన మారణ హోమంకు ప్రతీకారంగా నిన్న అర్ధరాత్రి 1:44 నిమిషాలకు భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో 9 ఉగ్రవాద శిబిరాలను, స్థావరాల పై మెరుపు దాడి చేసి మట్టుబెట్టడంతో పాటు టెర్రరిస్టులను హతమార్చి హిందు ఆడబిడ్డల నుదుట సింధూరాన్ని తుడిచిన దానికి ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు ఆడబిడ్డల కసి నెరవేరినట్టయిందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. హిందు ఆడబిడ్డల కళ్లముందే తమ భర్తలను, తండ్రులను అతి కిరాతకంగా చంపి ఆడబిడ్డల నుదుట కుంకుమ తుడిచేసిన టెర్రరిస్టులను, వారి స్థావరాలను మట్టుబెట్టడానికి ఆపరేషన్ సింధూర్ ను భారత సైన్యం చేపట్టి ప్రతీకారం తీర్చుకోవడాన్ని యావత్ దేశం గర్విస్తోందని బేతి మహేందర్ రెడ్డి కొనియాడారు. కొంతమంది సెక్యూలర్ ముసుగులో ఉండి దేశానికి వ్యతిరేకంగా, మోదీ సర్కార్ కు వ్యతిరేకంగా తప్పుడు వార్తలను చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మీడియా, యూట్యూబ్ ఛానళ్ల వారికి ఇది చెంపదెబ్బ లాంటిదని, అలాగే ఎలక్ట్రానిక్ మీడియా డిబేట్స్ లలో కాంట్రవర్సీ స్టేట్మెంట్స్ ఇచ్చే పార్టీల నాయకులకు కూడా ఆపరేషన్ సింధూర్ ఒక చెంపదెబ్బ లాంటిదని మహేందర్ రెడ్డి ఘాటుగా ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారత్ సర్కార్ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను ఏ విధంగా మట్టుబెట్టాలో గతంలో సర్జికల్ స్ట్రైక్ ద్వారా, నేడు ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రతీకారం ఎలా తీర్చుకోవాలో ప్రపంచానికి భారత్ చాటి చెప్పిందని, అలాగే 9 ఉగ్రవాద శిబిరాలు అనగా స్థావరాల పై దాడి చేసి వందల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టితే పాకిస్థాన్ కు వచ్చిన నొప్పి ఏమిటోనని, ప్రతీకారం తీర్చుకుంటామని ఏకంగా పాకిస్థాన్ ప్రభుత్వమే స్టేట్మెంట్ ఇవ్వడాన్ని ఉగ్రవాద దేశంగా తమకు తామే ఒప్పుకున్న విషయాన్ని చైనాతో పాటు పాకిస్థాన్ కు మద్దతు తెలిపే దేశాలు పాకిస్థాన్ నిజస్వరూపాన్ని తెలుసుకోవాలని, ఈ ఆపరేషన్ సింధూర్ తో ఆగకుండా భవిష్యత్ లో ప్రపంచ పటంలో పాకిస్థాన్ అనే దేశమే లేకుండా చేయడమే లక్ష్యా%శీ%గా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):**
మే 22 న కరీంనగర్ మాత శిశు చౌరస్తాలో నిర్వహించే శ్రీ మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలను ప్రభుత్వపరంగా ఘనంగా నిర్వహించాలని మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు అధికారులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, సోషల్ వెల్ఫేర్ డిడి పి పవన్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాలు నిర్వహించినట్టు డా. మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ జయంతిని కూడా అధికారికంగా ఘనంగా నిర్వహించాలని ప్రజా ప్రతినిధులను అధికారులు కలిసి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాలను ఇవ్వడం జరిగినది.. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ బొగ్గుల మల్లేశం జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాల సంఘ నాయకులు దండి రవీందర్, మద్దెల రాజేందర్, జంజుపల్లి వివేక్ మహేష్ పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

**-ప్రేమించిన యువతి మోసం చేసిందని సెల్ఫీ వీడియో**



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్) :**
ప్రేమించిన యువతి మోసం చేసి తనను కాదని వేరే వ్యక్తిని వివాహం చేసుకుందని తీవ్ర మనస్తాపం చెందిన ఓ యువకుడు సెల్ఫీ వీడియో తీసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని లక్ష్మణ పల్లి గ్రామానికి చెందిన దార ఎల్లేష్(24) అనే యువకుడు హైదరాబాదులోని ఓ యువతితో గత ఏడు సంవత్సరాల నుండి ప్రేమ వ్యవహారం నడిపాడు. తనతో సహజీవనం చేసిన అమ్మాయి తనను కాదని వేరే అబ్బాయిని పెళ్లి చేసుకోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన ఆ యువకుడు తన మరణానంతరం ఆ యువతని అక్కడికి తీసుకుని వచ్చి వారిపై చర్యలు తీసుకోవాలని సెల్ఫీ వీడియో తీసి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

## అభాగ్యులకు అండగా ఆలయ ఫౌండేషన్



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన మ్యాక మల్ల మొగిలి అనే కార్మికునికి ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి చొరవతో బాధితునికి భగవాన్ మహవీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో జైపూర్ కృత్రిమ కాలును అమర్చారు. బాధితుడు మ్యాకమల్ల మొగిలి అతని కుటుంబ సభ్యులు ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి కి జీవిత కాలం రుణపడి ఉంటామని మాకు ఆయన చేసిన మేలు జీవితాంతం మర్చిపోమని అన్నారు. ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం

**-సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు బండ శ్రీనివాస్‌కు ఘన సన్మానం**



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
ప్రపంచ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట లోని గాంధీ చౌరస్తా లో సీనియర్ క్రీడాకారులు కేక్ కటింగ్ చేసి ఘనంగా ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు మాజీ ఎస్పీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గత నాలుగు ప్రశాబ్దాలుగా జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలు సాధించిన ఘనత ఉందన్నారు. క్రీడాల పట్ల ఆసక్తి ఉన్నవారికి ఎల్లవేళలా మా సహాయ సాకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం జాతీయ క్రీడాలరులు బండ శ్రీనివాస్, రామ్ రాజా బాబు, అంబాల ప్రభాకర్ (ప్రభు) లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామ్ శ్రీనివాస్, డి కె స్వామి, కుమార్, ఎగిత అశోక్, గండికోట సమ్మయ్య, రామ్ శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, కొలుగూరి సురేష్ ,నరేష్, శ్యామ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదలైన అడ్మిషన్లు

**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
జమ్మికుంట లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభ మైయ్యాయని, ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీ జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో బుధవారం అధ్యాపకులు ఐదు బృందాలుగా ఏర్పడి ఇల్లందకుంట, జమ్మికుంట వీణవంక, హుజురాబాద్ మండలాలలోని పలు గ్రామాలలో నూతన విద్యా సంవత్సరం 2025-26 లో అడ్మిషన్ల కోసం ప్రచారం చేశారు. గ్రామాలలో ఇంటింటా తిరుగుతూ కర్ర పత్రాలను పంపిణి చేశారు. విద్యార్థులతో మాట్లాడి తమ కళాశాలలో చేరాలని కోరారు. కళాశాలలోని వస తుల గురించి వివరించారు. ఈసంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరు హాస్టల్ వసతి ఉందన్నారు.



# హిమోగ్లోబిన్ తక్కువగా ఉందా..?

**హిమోగ్లోబిన్ తగ్గితే..**

**బాడీలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గితే రక్తహీనత ఏర్పడుతుంది. దీంతో నీరసం, బలహీనమవ్వడం, ఇతర సమస్యలకి కారణమవుతుంది. ఇలాంటప్పుడు హిమోగ్లోబిన్ స్థాయిలు పెరిగేందుకు డాక్టర్‌ని సంప్రదించడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకుంటే మీ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు.**



**మన శరీరంలో హిమోగ్లోబిన్ ఎర్ర రక్త కణాల్లో ఉంటుంది. ఇది ఒక ప్రోటీన్. ఐరన్ సహాయంతో హిమోగ్లోబిన్ ఊపిరితిత్తుల్లో ఉండే ఆక్సిజన్‌ను గ్రహించి శరీర భాగాలకు చేరవేస్తుంది. మళ్లీ శరీర భాగాల్లో ఉండే కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకుని ఊపిరితిత్తు లకు చేరవేస్తుంది. అంతేకాకుండా రక్తంలో ఉండే పోషకాలను కూడా కణాలకు అందిస్తుంది. ఇలా హిమోగ్లోబిన్ మన శరీరంలో విధులను నిర్వహిస్తుంది. అయితే శరీరంలో తగినంత ఐరన్ లేకపోతే హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. దీంతో శరీర భాగాలకు ఆక్సిజన్ సరిగ్గా లభించదు. ఫలితంగా శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. అలాగే రక్తహీనత సమస్య కూడా వస్తుంది. కనుక శరీరంలో హిమోగ్లోబిన్ తగిన మోతాదులో ఉండేలా చూసుకోవాలి. అయితే పలు రకాల ఆహారాలను తినడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు.**



**యాపిల్, దానిమ్మ పండ్లు..**

యాపిల్ పండ్లలో విటమిన్ సి, ఐరన్ అధికంగా ఉంటాయి. అందుకని రోజుకు ఒక యాపిల్ ను తింటే కావల్సినంత ఐరన్ లభిస్తుంది. మన శరీరం ఈ ఐరన్‌ను శోషించుకుంటుంది. దీంతో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. అలాగే దానిమ్మ పండ్లనుకూడా తినవచ్చు. ఈ పండ్లలోనూ ఐరన్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. అరటి పండ్లలోనూ ఐరన్ ఎక్కువగానే ఉంటుంది. అలాగే ఈ పండ్లలో విటమిన్ బి6 ఎక్కువగా ఉంటుంది. ఇవి హిమోగ్లోబిన్ తయారీకి దోహదం చేస్తాయి. దీని వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి.

**నారింజ పండ్లు..**

నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీంతో హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది. జామ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఐరన్ కూడా వీటి ద్వారా సమృద్ధిగానే లభిస్తుంది. ఇవి ఎర్ర రక్త కణాల తయారీకి దోహదం చేస్తాయి. దీని వల్ల హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. స్ట్రాబెర్రీలలో విటమిన్ సి, ఐరన్



అధికంగా ఉంటాయి. వీటిని తింటే శరీరం ఐరన్‌ను ఎక్కువగా శోషించుకుంటుంది. ఇది హిమోగ్లోబిన్ తయారీకి ఉపయోగపడుతుంది.

**పుచ్చకాయలు..**

పుచ్చకాయలను తినడం వల్ల శరీరంలోని వేడి తగ్గడమే కాదు, ఇంకా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. పుచ్చకాయల్లో నీటి శాతం అధికంగా ఉంటుంది. అలాగే ఐరన్, విటమిన్ సి



కూడా ఎక్కువగానే ఉంటాయి. పుచ్చకాయలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచవచ్చు. దీంతో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. కివి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీని వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు. దీంతో జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. ఆరోగ్యంగా ఉంటారు.



# దివ్య ఔషధం చెరుకు రసం

**పుష్కలంగా పోషకాలు**

**కల్తీ లేకుండా స్వచ్ఛమైన పానీయాల్లో కొబ్బరిబోండం ఒకటిగా, రెండోది చెరుకు రసం దీనిని అన్ని కాలాల్లో తయారుచేసి విక్రయిస్తుంటారు. ప్రధానంగా వేసవిలో విక్రయాలు జోరుగా సాగుతుంటాయి.**

*ప్రస్తుతం పల్లె, పట్టణం అని తేడా లేకుండా చెరుకు రసాన్ని విక్రయిస్తున్నారు. ధర కూడా అందుబాటులో ఉండి ఆరోగ్యానికి చెరుకు రసంలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయని, మండు టెండల నుంచి ఉపశమనం పొందేందుకు ఎంతో ఉపయోగపడుతుందని వైద్యాధికారులు సూచిస్తున్నారు. చెరుకు రసం తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ పెరగడంతోపాటు ఎలాంటి వ్యాధులు దరి చేరవని, ప్రతి ఒక్కరు క్రమంగా చెరుకు రసాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు.*

**చెరుకు రసం వల్ల ఉపయోగాలు..**

- చెరుకు రసంతో అలసట తీరడమే కాకుండా సమస్యలు నివారిస్తుంది.
- రక్తంలో చక్కర శాతం తగ్గి కళ్ళు తిరుగుతున్నట్లు అనిపించినప్పుడు చెరుకు రసం తాగుతే ఉపశమనం పొందవచ్చు.
- ప్రతినిత్యం గ్లాసు రసం తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది.
- కొద్దిగా నిమ్మరసం కలిపి తాగితే జీర్ణశక్తి సులువుగా అవుతుంది.
- చెరుకు రసంలో ఉత్తమ రకం లోహం లభ్యమవుతుంది.
- చెరుకు రసంలో అల్లం కలిపి తాగితే గొంతు గరగర నుంచి ఉపశమనం పొందవచ్చు.
- పచ్చకామెర్ల వ్యాధిగ్రస్తులు రసం తాగితే ఎంతో మేలు కామెర్లను చాలా వరకు కంట్రోల్ చేస్తుంది.
- విటమిన్ బి ఉన్నందున దీన్ని సర్వ శ్రేష్టమైన సరువు టానిక్ అని అంటారు.
- వాంతులు జరిగినప్పుడు దీని తాగితే సమస్యలు నివారిస్తుంది.





## మార్కెట్

# రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్-440 బైక్ విక్రయాలు బంద్..!

భారత్‌కు చెందిన ప్రముఖ ద్విచక్ర వాహనాల కంపెనీ రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 మోడల్ బైక్ అమ్మకాలను నిలిపివేసింది. ఐదు నెలల కింద లాంచ్ చేసిన ఈ బైక్ ఇంజిన్‌లో సాంకేతిక లోపాలు తలెత్తాయని.. అందుకే విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. ఈ పరిణామంతో ఈ మోడల్ బైక్‌ని కొనుగోలు చేసిన వాహనదారులు ఆందోలనకు గురవుతున్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 మోడల్ బైక్‌ని రూ.2.08లక్షలకు (ఎక్స్‌షోరూం) ధరతో మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. మార్కెట్‌లో ఈ బైక్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. తాజాగా ఈ బైక్‌లో ఇంజిన్ కీలక భాగంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు తెలుస్తున్నది. స్క్రామ్ 440 ఇంజిన్‌లోని మాగ్నెటిక్ కాయిల్‌లో అమర్చే 'వుడ్రఫ్ కీ' భాగంలో లోపాన్ని గుర్తించింది. దీని కారణంగా బైక్ కొంత దూరం వెళ్లాక ఆపిన సమయంలో తిరిగి స్టార్ కావడం లేదంటూ పలువురు ఫిర్యాదు చేశారు. ఇంజిన్ నడుస్తున్న సమయంలో మధ్యలో ఆగిపోవడం వంటి సమస్యలు ఏం లేవని.. కేవలం ఒకసారి ఇగ్నిషన్ స్విచ్ ఆఫ్ చేశాక తిరిగి ఇంజిన్ ప్రారంభం కాకపోవచ్చని సమాచారం. దీన్ని గ్రహించిన కంపెనీ స్క్రామ్ 440 అమ్మకాలు, బుకింగ్స్, డెలివరీలను తాత్కాలికంగా నిలిపివేసింది. ఇప్పటికే విక్రయించిన బైక్‌లో సమస్య తలెత్తిన, లోపాలు లేని బైక్‌లకు సైతం వుడ్రఫ్ కీలను పంపే ప్రక్రియను కంపెనీ ప్రారంభించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. వాటిని సర్వీస్ సెంటర్ల ద్వారా బైక్‌లకు ఉచితంగానే అమర్చనున్నట్లు కంపెనీ వర్గాలు చెప్పాయి. ఇప్పటి వరకు కంపెనీ ఉత్పత్తి చేసిన స్క్రామ్ 440 మోడల్‌లో కేవలం రెండుశాతం బైక్‌లలో మాత్రమే ఈ సమస్య ఉన్నట్లు అంచనా. వినియోగదారుల భద్రత, రైడింగ్ అనుభవానికి ప్రాధాన్యం ఇస్తూ కంపెనీ ఈ నిర్ణయం తీసుకుందని సంబంధిత వర్గాలు తెలిపారు. మళ్లీ బైక్‌ల బుకింగ్, డెలివరీ ఎప్పుడు పునః ప్రారంభిస్తుందనేది కంపెనీ ప్రకటించలేదు. కంపెనీ సమస్య ఉన్న బైక్‌లను సరి చేసిన తర్వాతనే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే, దీనిపై కంపెనీ అధికారికంగా స్పందించలేదు.



# ఆపరేషన్ సింధూర్‌తో స్టాక్ మార్కెట్‌పై ప్రభావం

పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో భారతదేశం దాడులు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం ప్రారంభ ట్రేడింగ్‌లో బెంచ్‌మార్క్ స్టాక్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ సాపేక్షంగా ప్రశాంతంగా ఉన్నాయి. పాకిస్థాన్ మిలటరీ క్యాంపులను గానీ, పౌరులను కానీ లక్ష్యంగా దాడులు జరగకపోవడం కేవలం ఉగ్రవాద శిబిరాల పైనే దాడులు జరగడం వల్ల మార్కెట్‌లో పెద్దగా ప్రభావం చూపదని నిపుణులు చెబుతున్నారు. కచ్చితంగా భారతదేశంలో ప్రతీకారం తీర్చుకుంటుందని ఎప్పటి నుంచో ఊహిస్తున్న విషయమే. అందువల్ల మార్కెట్‌లో ఈ ప్రభావం పెద్దగా పడలేదు. బుధవారం మార్కెట్ ప్రారంభంలో బీఎస్‌ఈ సెన్సెక్స్ 0.2% లేదా 155.7 పాయింట్లు క్షీణించి 80,641 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 0.3 శాతం లేదా 81.55 పాయింట్లు పడిపోయి 24,379 వద్ద ముగిసింది. నిఫ్టీలో అగ్రస్థానంలో ఉన్న వాటిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, జియో ఫైనాన్షియల్, ఎస్‌బీఐ లైఫ్, ట్రెంట్, ఎటర్నల్ ఉన్నాయి. అయితే భారతదేశ విస్తృత మార్కెట్లు బాగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 2 శాతం తగ్గాయి. అలాగే నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 2.2% పడిపోయాయి. బీఎస్‌ఈలో ట్రేడవుతున్న 4,072 స్టాక్‌లలో 3,209 క్షీణించగా, 742 మాత్రమే పురోగమించాయి. ఇది విస్తృత బలహీనతను



సూచిస్తుంది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఇటీవల పెరిగిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో గత రెండు వారాలుగా మార్కెట్ పెద్దగా పుంజుకోలేదని నిపుణులు వివరిస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అనిశ్చితి కారణంగా నిఫ్టీ 200–400 పాయింట్లు సరిదిద్దుకోగలిగినప్పటికీ పరిస్థితి పూర్తి స్థాయి సంఘర్షణగా దిగజారితే తప్ప లోతైన క్షీణత అసంభవమని చెబుతున్నారు. ఈ రోజే ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య విధాన ఫలితం వెలువడనున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు చాలా జాగ్రత్తగా ఉన్నారు. భారతదేశం ప్రతీకార చర్యల వల్ల మార్కెట్ ప్రభావితం అయ్యే అవకాశం లేదని ఎందుకంటే మార్కెట్‌కు ముందే తెలుసని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. అయితే ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్థాన్ తీసుకునే చర్యలు.. భారత్ ప్రతిస్పందన వంటి విషయాలపై మార్కెట్ ఆధారపడి ఉందని, వెంటనే కలిగే నష్టం ఏదీ లేదని పేర్కొంటున్నారు . ఫెడరల్ రిజర్వ్ రేట్లు కూడా స్థిరంగా ఉంచుతుందనే అంచనాల నేపథ్యంలో స్వల్పకాలికంగా మార్కెట్ దిశను ప్రభావితం చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# గృహ రుణాలపె బీవోబీ శుభవార్త

ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) గృహ రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. గృహ రుణాలపై వడ్డీరేటును ఒకేసారి 40 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు నిర్ణయం తీసుకున్నది. ఈ తగ్గింపు కొత్తగా గృహ రుణాలు తీసుకునేవారికి వర్తించనున్నదని పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో వేతన జీవులు తీసుకునే రూ.15 లక్షలకు పైగా గృహ రుణాలపై వడ్డీరేటు 8 శాతంతో ప్రారంభంకానున్నాయి. గరిష్ఠంగా 9.50 శాతం వసూలు చేస్తున్నట్టు పేర్కొంది. వారి క్రెడిట్ స్కోర్ ఆధారంగా వడ్డీరేట్లను నిర్ణయించనున్నట్టు, అలాగే ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఫీజులపై డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఇప్పటికే బ్యాంక్ రెపో రేటుతో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేటును తగ్గించిన విషయం తెలిసిందే. అలాగే మహిళా రుణగ్రహీతలకు 5 బేసిస్ పాయింట్ల రాయితీని కల్పిస్తున్న బ్యాంక్..40 ఏండ్ల లోపు మహిళలు తీసుకునే గృహ రుణాలు, లోన్ ట్రాన్స్‌ఫర్ చేసుకునే వారికి 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు బీవోబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ ముదలియర్ తెలిపారు. గృహాలు కొనుగోలు చేసేవారికి తక్కువ వడ్డీకే రుణాలు అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. అలాగే గత నెలలో మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని కూడా సవరించింది. ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.15 శాతానికి, ఏడాది రుణాలపై 9 శాతంగా నిర్ణయించింది. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్‌లు గృహ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించాయి.



బ్యాంక్ లాభం రూ.5,048 కోట్లు.. బీవోబీ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. మార్చి త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.5,048 కోట్ల నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,886 కోట్ల లాభంతో పోలిస్తే కేవలం 3 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.33,775 కోట్ల నుంచి రూ.35,852 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్‌ఈకి సమాచారం అందించింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.92 శాతం నుంచి 2.26 శాతానికి దిగిరాగా, నికర ఎన్‌పీఏ 0.68 శాతం నుంచి 0.58 శాతానికి దిగొచ్చాయి. మరోవైపు, 2024–25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1,38,089 కోట్ల ఆదాయంపై రూ.19,581 కోట్ల నికర లాభాన్ని గడించింది. అలాగే గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.8.35 డివిడెండ్‌ను బ్యాంక్ బోర్డు ప్రతిపాదించింది. నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో బ్యాంక్ షేరు కుప్పకూలింది. మార్కెట్ ముగిసే సమయానికి 10.27 శాతం తగ్గి రూ.223.65 వద్ద ముగిసింది. దీంతో బ్యాంక్ మార్కెట్ విలువ రూ.13,238.68 కోట్లు కరిగిపోయి రూ.1,15,657.52 కోట్లుగా నమోదైంది.



## ఏటీఎం మోసాలు పట్ల జాగ్రత్త వహించాలి

టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రజలు తమ పనులను చాలా సులువుగా చేసుకోగలుగుతున్నారు. గతంలో రోజంతా కష్టబడి చేసే పనులు.. నేడు నిమిషాల మీద జరిగిపోతున్నాయి. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు విపరీతంగా పెరిగిపోయారు. వివిధ రకాల మోసాలతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులను కాజేస్తున్నారు. ముఖ్యంగా ఏటీఎంల దగ్గర అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. వాటితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఏటీఎంలో బ్యాంకు డెబిట్ కార్డును పెట్టే ముందు రద్దు చేయి బటన్ ను రెండు సార్లు నొక్కితే మోసాల బారిన పడకుండా ఉండొచ్చని దాని సారాంశం. అది నిజమేనా.. దాని వెనుక ఉన్న అసలు సంగతి ఏమిటో తెలుసుకుందాం. ఏటీఎంలో లావాదేవీలు నిర్వహించే ముందు మెషీన్‌లోని రద్దు చేయి అనే బటన్ రెండు సార్లు నొక్కితే మంచిదని ఇటీవల సోషల్ మీడియలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. అది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో చాలామంది వినియోగదారులు దాన్ని నిజమనుకుంటున్నారు. ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు అలాగే చేస్తున్నారు. అసలు ఇది నిజమేనా అనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టు నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూర్ (పీఐబీ) రంగంలోకి దిగింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టును పరిశీలించింది. అనంతరం అది నకిలీ పోస్టుగా తేల్చింది. ఏటీఎం మెషీన్ లో అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ పోస్టు చేయలేదని కూడా తేల్చి చెప్పింది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏటీఎం వద్ద అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించింది. టెక్నాలజీపై అవగాహన పెంచుకుని, దానికి అనుగుణంగా లావాదేవీలు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపింది. ఆధునిక కాలంలో పెరిగిన సాంకేతికతతో బ్యాంకు లావాదేవీలు చాలా సులువుగా జరుగుతున్నాయి. గతంలో డబ్బులను తీసుకోవాలంటే ఉదయాన్నే బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ లైన్ లో నిలబడి మన వంతు వచ్చాక డబ్బులను తీసుకునేవాళ్లం. ఈ పని చేయడానికి దాదాపు ఒక పూట సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతి ఊరిలోనూ ఏటీఎం లు వచ్చేశాయి. ఏ సమయంలోనైనా అక్కడకు వెళ్లి చాలా సులువుగా డబ్బులు తీసుకోవచ్చు. అయితే ఏటీఎం వద్ద అనేక మోసాలు జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తల పేరుతో నకిలీ పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటితో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

## సుల్తానాబాద్‌లో వాసవీ మాత జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, మే 07 (నినాదం న్యూస్):**
ఆర్యవైశ్యులఆరాధ్య దైవమైన వాసవి కన్యకా ప రమేశ్వరి ఏడవ వార్షికోత్సవ వేడుకలు సుల్తానాబాద్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అర్చకులు ఉప్పరమల్యాల చంద్ర శే ఖర్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు రామయ్య,పో లాస అశోక్, సుబ్రమణ్యం, అంజు ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ పూజతో ప్రారంభం కాగా హెూమం, కుంకుమ పూజ, అమ్మవారికి పాలాభిషేకం, ఓడి బియ్యం,అమ్మవారి పల్లకి సేవ వేడుకలు ఘనంగా జరిగాయి. హెూమం పూజ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి లతా, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొ మురవెల్లి రామ్మూర్తి సత్తెమ్మ , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ లక్ష్మి , ప ట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాణి శంకర్ , కొల్లూరి జనార్ధన్ వసంత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నగునూరి అశోక్ కుమార్, మాదురి ప్రసాద్,అయితు రమేష్ ,ఆర్యవైశ్య సం ఘం జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి,పల్ల కి షన్,శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ , అల్లంకి నందన్న, కొమురవెల్లి శ్రీనివాస్, తోడుపు నూరి రాజేంద్రప్రసాద్, పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య యూత్ అధ్యక్షుడు పల్ల అనిల్, వాసవి క్లబ్ అ ధ్యక్షులు అల్లంకి హరీష్ , సిరిపురం రమేష్ , పు ల్లూరి రమేష్ , రామిడి రవీందర్ పలువురు పాల్గొ న్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**సుల్తానాబాద్,మే 07 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామంలో వి ద్యుత్ షాక్ తో గేదె మృతి చెందినట్లు రైతు కొల్లూ రు రాజయ్య తెలి పారు. బుధవారం గేదె పశు గాసం మేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు వి ద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింద ని తెలిపారు. చనిపోయిన గేదె విలువ 80 వేల రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవా లని వేడుకున్నారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం
### -కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**సుల్తానాబాద్, మే 07 (నినాదం న్యూస్):**
ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చ ట్టం భూ భారతి తో గ్రామాలలో ఉన్న భూ సమ స్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కో య శ్రీ హర్ష అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కా ర్యక్రమం లోజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అ దనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కోర్టు కేసులు, కు టుంబ వివాదాలు మినహాయించి మిగిలిన అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరి ష్కారం చూపుతుందని అన్నారు. భూమి ఉన్న ప్ర తి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్ర భుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నా రు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ త యారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల వి స్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తె లిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉ న్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందిం చాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల ప రిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కో ర్టు స్టే విధించిందని, పెండింగ్ సాధా బైనామా పరి ష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆ ర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు. చి న్న సన్నకారు రైతులు 2014 కంటే ముందు కొను గోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూ ములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుం దని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనా మా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్ర మే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నా రు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అం దించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దు లు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారుల కు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉం టుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం పట్ల సామాజిక మాధ్యమాలలో విష ప్రచారాలు, తప్పుడు వీడియోలను సర్క్యులే ట్ చేస్తున్నారని, వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మ న్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ రామచందర్ రావు,రైతులు, ప్రజా ప్ర తినిధులు ,వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అ ధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మురళీధర్ రావు ఆశయాలను కొనసాగించాలి

- మాజీ సర్పంచ్ ధన్నాయక్ దామోదర్ రావు
- మురళీధర్ రావుకు ఘన నివాళులు



**సుల్తానాబాద్, మే 07 (నినాదం న్యూస్):**
మురళీధర్ రావు ఆశయాలను కొనసాగించాలి అ ని గట్టేప ల్లి మాజీ సర్పంచ్, ఎంపీటీసీ దన్ నాయ క్ దామోదర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. బు ధవారం సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామం లోని స్వర్గీయ మురళీధర్ రావు విగ్ర ఆవిష్కరణ చేసి మూడు సంవత్సరాల సందర్భంగాపూల మా లవేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భం గాదామోదర్ రావు మాట్లాడుతూ, గట్టేపల్లి ము రళీధర్ రావు గ్రామానికి కాకుండా రాష్ట్రానికి ఎన లేని సేవలు చేయడమే కాకుండా గరీబీ హటావో అనే నినాదం తో ఆనాడు భూస్వాములు పెత్తం దారి వ్యవస్థను రూపుమాపే దిశలో పేదలకు న్యా యం చేసి గ్రామాలలో ఉన్నటువంటి హిందూ ము స్లిం క్రిస్టియన్స్ వ్యత్యాసాలు లేకుండా అందర్నీ మమేకం చేసినటువంటి గొప్ప మహానుభావుడు అని కొనియాడారు. వారి అడుగుజాడల్లో నడుస్తు న్న టువంటి వారి కుమారుడు యోగ సంపత్ కు మార్ అందరి మన్నలను పొందుతూ ఒక రిటైర్డ్ ఉద్యోగాక కరాటే యోగా తోపాటు అనేక పుస్తకం లను రచించినటువంటి మహానుభావుడు వారి తండ్రి జ్ఞాపకార్థం గ్రామంలో గ్రామస్తుల సహకారం తో విగ్రహాన్ని ఆవిష్కరణ చేసుకొని ప్రతి సంవత్స రం కూడా ఏదో ఒక కార్యక్రమం చేపడుతూ ముం దుకు పోతున్నటువంటి విషయం అని దామోదర్ రావు గుర్తు చేసుకున్నారు. మురళీధర్ రావు అన్ని విద్యలతో పాటు జలస్తంభన విద్య తో పాటు అ నేక విలువిద్యలు నేర్చుకొని ఎంతోమంది అక్రమా ర్కుల గుండెల్లో నిద్రపోయినట్టు పేర్కొన్నారు. మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కోడి కనకయ్య గ్రామ పెద్దలు జానా మధురయ్య,బండ శంకర్ పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధి పనులు కట్టు దిట్టంగా చేపట్టాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- మే 20 నాటికి లబ్ధిదారులకు 2బీ.హెచ్.కే ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలి
- పట్టణంలో ఆస్తి పన్ను 6 కోట్లకు పెంచుకునేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై సమీక్షించిన కలెక్టర్



**పెద్దపల్లి, మే07(నినాదం న్యూస్):**
ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే పట్టణ అభివృద్ధి పనులను కట్టుదుట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సీవరేజి లైన్ మొదలగు మౌలిక వసతుల పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగు నీటి సరఫరా పకడ్బందిగా ప్రతి ఇంటికి జరుగుతుందో లెదో పరిశీలించి 15 రోజులలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి లబ్ధిదారుని పేరు పై విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వాలని, మే 20 నాటికి లబ్ధిదారులకు ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి 2 బీ.హెచ్.కే ఇంటికి పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు అందాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద 25 కిలో మీటర్ల పైప్ లైన్, 3 ట్యాంకులు, 2 వేల ఇండ్లకు కనెక్షన్ మంజూరు జరిగిందని , వీటిని సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో చేపట్టిన సిసి రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనుల పై నివేదిక అందించాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో పట్టణ ప్రగతిని అంచనా వేస్తూ ప్రతి రోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ సూచించారు. వేసవి కాలంలో పట్టణంలో ఎక్కడా కూడా త్రాగు నీరు ఇబ్బంది రావద్దని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే చివరి నాటికి పెద్దపల్లి పట్టణంలో ఎక్కడా డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పెద్దపల్లి టౌన్ లో కమర్షియల్ కార్యకలాపాలు జరుగుతున్న భవనాలు, ప్రజల నివాసాల నుంచి వసూలు చేసే ఆస్తి పన్నును సమీక్షించుకోవాలని, సంవత్సరానికి కనీసం 6 కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు జరిగేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో ఉన్న లేఔట్ ప్రతిపాదనల పై కలెక్టర్ చర్చించారు. పట్టణంలో ఎక్కడా కూడా అక్రమ లెఔట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ నుంచి తీసుకున్న అనుమతి కంటే అధికంగా ఫ్లోర్ నిర్మించే వారి పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పై కలెక్టర్ సమీక్షిస్తూ, తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం పై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. డిసెంబర్ 31 వరకు 100% సేగ్రిగేషన్ సాధ్యం కావాలని అన్నారు. ప్రజల ముందే చెత్త వెసి తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంలో మున్సిపల్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను చూపించాలని వేరు వేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి అందించే ప్రజలను సన్మానించాలని అన్నారు. పట్టణంలో ఎక్కడా విద్యుత్ 3వ వైర్ లేకుండా ఉండటానికి వీలు లేదని అన్నారు. పట్టణంలో 3వ విద్యుత్ వైర్ పెండింగ్ ఉన్న చోట్ల వెంటనే చేపట్టాలని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ అధికారులతో విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి
- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ



**పెద్దపల్లి,మే07(నినాదం న్యూస్):**
యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలోని ముత్తారం, మచ్చుపేట, పారుపల్లి,కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, పెద్దరాత్ పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం స్టాక్ వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు కాంటా వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల నుంచి కనీసం 6 నుంచి 8 లారీల వరకు లోడ్ రైస్ మిల్లులకు తరలించాలని , ఎక్కడ హమాలీల , రవాణా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ముత్తారం మండల హెడ్ క్వార్టర్ లో జరుగుతున్న వరంగల్, మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ సురేష్, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీష్ రావు, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, ఏ.డి.ఏ వ్యవసాయ శాఖ అధికారి అంజని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

- నెలరోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలు



**మంథని టౌన్ మే 07 (నినాదం న్యూస్ ) :** మంథని పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నెల రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ఆర్యవైశ్యులె కాకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గత నెల రోజులగా వాసవి మాత జయంతి వేడుకలు నిర్వహించడం విశేషం. బుధవారం వాసవి మాత జయంతి సందర్భంగా దేవాలయంలో ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు మంగళ స్నానం, అమ్మవారి అలంకరణ,, అభిషేకాలు, లలితా పారాయణం, వాసవి జీవిత చరిత్ర విశిష్టత, భజనతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మంగళహారతి తీర్థప్రసాద వితరణ అనంతరం భోజన కార్యక్రమాన్ని ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం మంథని పురవీధుల గుండా వాసవి మాత ఉత్సవ విగ్రహాలతో శోభ యాత్ర లో మహిళా భక్తుల కోలాటాలు వివిధ సంగీత కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నలమాస ప్రభాకర్ తో పాటు నిర్వాహకులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేసేందుకే భూభారతి

- సీడువడ్ల కొనుగోలులో వ్యాపారుల పట్ల జాగ్రత్త
- పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు
- గీత కార్మికులకు కాటమయ్య కిట్లను అందజేసిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, మే 07(నినాదం న్యూస్):**
రైతులకు న్యాయం చేసేందుకే భూభారతిని తీసు కురావడం జరిగిందని ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణా రావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బుధవారం భూ భారతి పై నిర్వహించిన అవగా హన సదస్సులో జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, అదనపు క లెక్టర్ డి.వేణు తో పలు శాఖల అధికారులతో కలి సి పాల్గొన్నారు. అనంతరంపెద్దపల్లి నియోజకవ ర్గంలోని గీతా కార్మికులకు కాటమయ్య కిట్ల ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అలాగే వివిధ గ్రామా లకు చెందిన 52 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ము బారక్ లబ్దిదారులకు అరవై లక్షల ముప్పై రెండు వేల రూపాయల విలువ గల చెక్కులను అలాగే 152 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు 44, లక్షల 36 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకు లతో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోసపోయిన రైతులను ఆదుకునేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ఎంతో ప్రయో జనం చేకూర్చుతుందన్నారు. భూమి రికార్డులు, రిజిస్ట్రేషన్లు పూర్తి పారదర్శకంగా ఈ చట్టం ద్వా రా చేసుకోవచ్చన్నారు. ఎలాంటి సమస్యలు ఉ న్నప్పటికీ పరిష్కార మార్గాలు ఉంటాయని తెలి పారు. ఎంతోమంది రిటైర్డ్ ఉన్నతాధికారులు, అ నుభవజ్ఞులతో సుదీర్ఘ కాలం పాటు చర్చలు జరిపి భూభారతి ని తీసుకురావడం జరిగిందని ఎమ్మె ల్యే తెలిపారు. గీత కార్మికుల సంక్షేమం, వారి రక్ష ణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య కిట్లను అందజేస్తుందని చెప్పారు. వీటిని సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్య క్రమంలోతహసిల్దార్, ఎక్సైజ్ అధికారులు, మార్కె ట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ లీడర్లు సాయిరి మహేందర్, సా రయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరు దు కృష్ణ, దామోదర్ రావు, మార్కెట్ కమిటీ డైరె క్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు అందజేత



**మంచిర్యాల ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్):**
వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, క్రీడాకారులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖాధికారి కీర్తి రాజ్ వీరు తో కలిసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు అందించిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సందర్భం గా ప్రత్యేక క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఖేలో ఇండియా సెంటర్ బాక్సింగ్ కోచ్ చిలువేరు రాజేష్, ఫుట్బాల్, వాలీబాల్, కరాటే శిక్షకులు వనిత, పున్నం చందు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పైనుంచి పడి గీతా కార్మికుడికి గాయం



**మంథని మే 7 (నినాదం న్యూస్):**
మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి చెందిన వంగల శంకర్ తాడి చెట్టు మీద నుండి క్రిందపడి గాయపడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వృత్తిలో భాగంగా శంకర్ తాడిచెట్టు ఎక్కగా అనుకోకుండా కిందపడడంతో కాలు, చెయ్యి, తలకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించారు.

## భారీ వృక్షం నేల కూలి చికెన్ సెంటర్ ధ్వంసం



**మంథని మే 7( నినాదం న్యూస్):**
భారీ వృక్షం నేలకూలి చికెన్ సెంటర్ ధ్వంసమైన సంఘటన బుధవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామంలో చోటు చేసుకున్నట్లు బాధితులు ఎండి అంకుస్ తెలిపారు. ఈదురు గాలులతో భారీ వృక్షం చికెన్ సెంటర్ పైన పడటం వలన రేకులు, చికెన్ సెంటర్ పూర్తిగా ధ్వంసం అయ్యాయని, ప్రధాన రహదారి అడ్డుగా పడడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు.

## తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**మంచిర్యాల ప్రతినిధి, మే 7(నినాదం న్యూస్):**
శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6 గని ఉద్యోగులు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6 గనిలో విధులు నిర్వహించిన కాల్వల సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. తోటి ఉద్యోగులు, సూపర్వైజర్స్, అధికారులు కలిసి స్వచ్ఛందంగా రూ. 1.02.500 జమ చేశారు. ఈ మొత్తాన్ని బుధవారం గని ఆవరణలో మేనేజర్ తిరుపతి చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వల సంపత్ మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని అభినందించారు.

## ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు మద్దతు తెలుపుతు బైక్ ర్యాలీ

**చెన్నూర్ మే 7 (నినాదం న్యూస్):**
చెన్నూర్ పట్టణంలో ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతు తెలుపుతూ పలు రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో అసువులు బాసిన అమాయక భారత పౌరుల ఆత్మ శాంతికై ఒక నిమిషం మౌనం పాటించారు..పహల్గాం ఉగ్రదాడికి ప్రతి చర్యగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్లో 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ వైమానిక దాడి జరిపి 30కి పైగా ఉగ్రవాదులను హతమార్చడం హర్షించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు..ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత ప్రభుత్వం తగిన బుద్ధి చెప్పాలని ఆకాంక్షించారు. తామంతా కూడా భారత సైన్యానికి, భారత ప్రభుత్వానికి ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు..

# పేదవారి కలలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..**
**అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యం..**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**వెంకటాపురం (నూగూరు) మే 7, నినాదం న్యూస్:** ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలతో బి.టి రోడ్డు నిర్మాణ పనులు, 150 లక్షల అంచనా విలువతో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎద్దుర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్షలతో బి.టి.రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఒ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామం 57 మందికి, నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. అనంతరం వెంకటాపురం మండలం కేంద్రంలో అంచనా విలువ 60లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఒ చిత్రమిశ్రాలతో కలిసి శంకుస్థాపన చేశారు. పాత్రపురం గ్రామంలోని రైతు వైదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8లక్షల 19వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు.

గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతిఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుం దని అన్నారు. నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను చూడచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు. అనంతరం. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని.ఐ టి డి ఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాలలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశల వారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీఇచ్చారు. తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమములలో ఏఎస్‌పి శివం ఉపాధ్యాయ, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్,,నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, చిడెం మోహనరావు, సయ్యద్ హుస్సేన్, పాయం రమణ, చిడెం శివ, బాలసాని వేణు, తదితరులు పాల్గొన్నారు.







# ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్‌లను వెంటనే అందజేయండి


**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**
**టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం**

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్‌లను వెంటనే అందజేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్ ద్వారా 30,500 దరఖాస్తులను ప్రాసెసింగ్ చేయడం ద్వారా బల్దియాకు సుమారు రూ.130 కోట్ల ఆదాయం సమకూరిందని, డబ్బులు చెల్లించిన దరఖాస్తుదారులకు క్రమబద్ధీకరణకు చెందిన ప్రొసీడింగ్‌లను అందజేయాలని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగర వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి నోటీసులు అందజేయాలని సూచించ గా, ఇప్పటివరకు 348 భవనాలకు నోటీసులు అందజేసినట్లు సిటీ ప్లానర్ తెలిపారు. బడా భవనాలలో ఉన్న సెల్లార్‌లలో ఏమైనా నిర్మాణాలు ఉంటే తొలగింపు, ఖాళీ చేయించాలని సెల్లార్‌లలో ఉండే ఎలక్ట్రికల్ డివైజ్‌లు మొదటి అంతస్తులో ఉండేలా చూడాలని, మోటార్ పంపు సెట్ లను అందుబాటులో ఉంచాలని, టిజి బిపాస్‌లో బిల్డింగ్ పర్మిషన్‌లను నిర్దిష్ట గడువు లోగా అనుమతిలు మంజూరు జరిగేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసిపిలు శ్రీనివాస్ రెడ్డి రజిత ఖలీల్ నస్రీన్ టిపిఎస్‌లు రోజారెడ్డి సుమన శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఈఈ కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేయండి



**వనపర్తి ప్రతినిధి, మే7 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డులో నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఈఈ కార్యాలయం ఉంది. ఈ కార్యాలయానికి బోర్డు లేకపోవడంతో ఇది నివాస గృహమా.. లేక ప్రభుత్వ కార్యాలయమా అనే అయోమయ పరిస్థితి ఉంది. ప్రతిరోజు ఆ కార్యాలయం అధికారులు, కాంట్రాక్టర్లు వచ్చి పోతుంటారు. అటువైపు నుండి వెళ్లే ప్రజలు ఇది కార్యాలయమా.. లేక నివాసగృహమా.. అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని నడిబొడ్డులో ఉన్న ఈఈ కార్యాలయానికి ఇది ఏ కార్యాలయమో సూచించే విధంగా బోర్డును ఏర్పాటు చేయకపోవడంలో అంతర్యం ఏమిటని పలు పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యాలయం ఆవరణలోనే వనపర్తి సబ్ డివిజన్ కార్యాలయంతో పాటు సీఈ కార్యాలయం కూడా ఉంది. అయినా ఈ కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటిపారుదల శాఖ ఈఈ కార్యాలయానికి బోర్డును ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.




# వినోదాత్మక చిత్రం సింగిల్



నవ్వించడం కష్టమన్న నటి కేతికశర్మ

ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తుల్లో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం నేను హిందీలో ఓ సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తారని కేతిక తెలిపింది.



# బాలీవుడ్ నటుడు అమీర్‌తో అల్లు అర్జున్ భేటీ

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమీర్‌ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్‌లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ– సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను ఇటీవల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు తెలిపారు.

# రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర

## చిత్రం తీస్తామని వెల్లడించి మహా సీఎం

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠీ రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాధ ఆధారంగా సినిమా తీయనున్నట్లు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నట్లు సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది.

# ఓటీటీలోకి వస్తున్న నితిన్ రాబిన్‌హుడ్

'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు ఛానల్‌లో, ఇటు ఓటీటీలోకి తీసు కొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రక టించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్ హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్‌వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైంది సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుం టాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలుచేస్తూ అనాథ శరణా లయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీకేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్ఘీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాల బాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? ఆమె ఇండియాకి ఎందుకొచ్చింది? అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది? అపాయంలో ఉన్న నీరా వాసుదేవ్‌కి రామ్ రక్షణ కల్పించాడా లేదా? అనేది మిగతా కథ.

# తెలుగు వెబ్ సిరీస్‌లోకి కోవై సరళ



లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్‌తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సీరిస్‌లో ఎంట్రీ ఇస్తోందట. యంగ్ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న వెబ్ సీరీస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మ కు ఇదే మొదటి వెబ్ సీరిస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సీరిస్ ను డైరెక్ట్ చేశాడు. అతనితోపాటు– ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జయ్ క్రిష్ దీనికి మ్యూజిక్ అందించాడు. త్వరలో ఈ వెబ్ సీరిస్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. మరి కోవై సరళ కామెడీ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న తెలుగువారికి ఆమె ఈ వెబ్ సీరిస్ తో ఎలాంటి వినోదాన్ని పండిస్తుందో చూడాలి.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741